RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 56 పేజీలు: 08 సోమవారం 11 ఆగస్టు 2025



# క్షమాపణలు చెప్పిన ఎన్టీఆర్..



ప్రజా గొంతుక డెస్క్ ఈవెంట్ లో నేను ఓ ముఖ్యమైన విషయం చెప్పడం మర్చిపోయాను. నన్ను క్షమించాలి. నా పాతిక సంవత్సరాల జర్నీని అభిమానులతో పంచుకునే ఆనందంలో ఈ తప్పిదం జరిగింది. ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, వారి సహాయ సహకారారాలు అందించినందుకు నా కృతజ్ఞతలు, ధన్యవాదాలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి, హైదరాబాద్ పోలీసులకు, యావత్ తెలంగాణ పోలీస్ డిపార్మెంట్ కి నా కృతజ్ఞతలు. శిరస్సు వంచి పాదాభివందనాలు చేసుకుంటున్నాను. సహాయ సహకారాలు అందించడమే కాదు, అభిమానులను ఎంతో బాధ్యతగా చూసుకొని వారి ఆనందానికి కారణమయ్యారు. దానికి అందరికీ ధన్యవాదాలు" అని ఎన్టీఆర్ తన వీడియోలో పేర్కొన్నారు.

# డెడ్ కాదు స్పీడ్ ఎకానమీ

ప్రజా గొంతుక డెస్క్ డెడ్ ఎకానమీ కాదు..స్పీడ్ ఎకానమి అని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలి వ్యాఖ్యలకు పరోక్షంగా షాక్ ఇచ్చారు. బెంగళూరుకు వచ్చిన ప్రధాని బెంగళూరును, ఇక్కడి యువత ఐటి ఘనతను కొనియాడారు దేశం మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా దూసుకువెళ్లుతోంది. ఇది అనన్య సాధ్య వేగవంత ప్రయాణం అన్నారు. దీనిని సాధించేందుకు తాము ఎంచుకున్నది ఆర్‌పిటి సూత్రం అని రిఫార్మ్, పర్ఫాం, ట్రాన్స్ఫాం ఈ సంస్కరణల సాకార పరివర్తన స్ఫూర్తితోనే మనం ఇప్పుడు మూడో నెంబరుకు చేరుకుంటున్నామిన తెలిపారు



# బీజేపీలోకి చేరిన గువ్వల బాలరాజు

ప్రజా గొంతుక డెస్క్ అచ్చంపేట నియోజకవర్గం మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలోకి చేరారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు గువ్వలకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచారు.రోజురోజుకీ బీజేపీ పార్టీ పట్ల ప్రజల్లో అవగాహన పెరుగుతోందని, మోదీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బాలరాజు పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని అన్నారు.

# రాహుల్‌కు మద్దతు గా వెబ్‌పోర్టల్

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ఎన్నికల సంఘం, బీజేపీపై రాహుల్ చేస్తున్న ఓట్ల చోరీ ఆరోపణలపై దేశవ్యాప్త ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. ఇందు కోసం ఒక వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. 'ఓట్ చోరీ'కి వ్యతిరేకంగా, ఈసీ నుంచి జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసేందుకు వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చింది. 9650003420 అనే నంబర్‌కు కాల్ చేయడం ద్వారా ఎస్ఎంఎస్ రూపంలో వచ్చే లింకులో కూడా రిజిస్టర్ చేసుకోవచ్చని పేర్కొంది. డిజిటల్ ఓటర్ల జాబితాను కోరుతున్న ప్రతిపక్ష నేత రాహుల్‌కు మద్దతు తెలపాలని కోరింది.






# అరాచకాలు పెరిగిపోయాయి

ప్రజా గొంతుక డెస్క్ పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానా ల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ ఆయన చేస్తున్న నిస్సిగ్గు, బరితెగింపు రాజకీయాలే దీనికి సాక్ష్యాలు అని ఆయన ఓ ట్వీట్చేశారు. ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది మొదలు పోలీసుల అరాచకాలు పెరిగిపోయాయి. వం దలమంది వైయస్సార్‌సీపీ, నాయకులను కార్యకర్తలను బైండోవర్ చేశారు.



# గాంధీ భవన్ కు రావొద్దా ఏంటి..

ప్రజా గొంతుక డెస్క్ క్రమశిక్షణా కమిటీ కంటే ముందే నేనే వచ్చాను.. గాంధీ భవన్‌కు రావొద్దా ఏంటి అని అక్కడ పలువురిపై కొండా మురళి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కాగా, వరంగల్ జిల్లాలో కొండా మురళి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఆ జిల్లాకు చెందిన ఆయన వ్యతిరేక వర్గం అధిష్టానానికి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై కొండా మురళి కూడా క్రమశిక్షణ సంఘం ముందు హాజరై ఇప్పటికే తన వాదనను వినిపించారు.



# బనకచర్లను కట్టనివ్వం

ప్రజా గొంతుక డెస్క్ పదేళ్లుగా అనేక ప్రాజెక్టులను బీఆర్ఎస్ పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. ఏపీ నిర్మించతలపెట్టిన బనకచర్లను ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడా కట్టనివ్వము అని చెప్పారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 11 ఆగస్టు 2025

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆహ్వానం



వివాహ శుభకార్యానికి హాజరుకావాలని కోరింతు /షాద్ నగర్ షాద్‌నగర్: బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తన సోదరుడి కుమార్తె వివాహానికి కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని ప్రత్యేకంగా కలసి ఆహ్వానించారు. ఈ నెల 13న జరగనున్న వివాహ వేడుకకు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రముఖులకు కూడా ఆహ్వాన పత్రికలు అందజేసినట్లు తెలిపారు."మా కుటుంబంలో జరగనున్న ఈ శుభకార్యానికి కేంద్రమంత్రి స్వయంగా విచ్చేయాలని కోరాను. ఆయన సానుకూలంగా స్పందించి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు" అని విష్ణువర్ధన్ రెడ్డి చెప్పారు.

# బీసీ కోటా పెంపుకు అడ్డుపడుతున్న మోడీ ప్రభుత్వం




టీపీసీసీ కోఆర్డినేటర్ బట్టు జగన్ యాదవ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం ఇవ్వకపోవడం, మంత్రి మండలి ఆమోదించిన ఆర్డినెన్సును గవర్నర్ తిరస్కరించడం కేంద్ర ప్రభుత్వ దుర్మార్గమని టీపీసీసీ కోఆర్డినేటర్ బట్టు జగన్ యాదవ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 6న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, బీసీ ప్రజల శక్తిని, ఉద్యమ స్ఫూర్తిని ప్రధాని మోడీ తక్కువ అంచనా వేస్తే రాబోయే ఎన్నికల్లో గద్దె దించుతామని హెచ్చరించారు. స్థానిక ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే బీజేపీ నేతలను బీసీ సమాజం నిలదీయాలని పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించి వారి రాజకీయ ఎదుగుదలను అడ్డుకుందని విమర్శించారు. బీసీల హక్కులకు అడ్డు పడుతున్న బీఆర్ఎస్, బీజేపీలను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించి, బీసీల కోసం పోరాడుతున్న కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్త్యా రమేష్ నాయక్, మేకల బాలు యాదవ్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# కొత్త ప్రభాకర్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి -



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్ సాబ్ డిమాండ్ ప్రజా గొంతుక( మెదక్ ప్రతి నిది ఆగస్ట్ 10) ఆదివారంమెదక్ నియోజకవర్గ%శ్%కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదివారం మెదక్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో మాట్లాడుతూ, మొన్న మెదక్లో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమంలో, దుబ్బాక ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లా మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారిని, జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ గారిని మరియు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గారిని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు హఫీజ్ మొల్సబ్ సాబ్ మాట్లాడుతూ : ప్రజాస్వామ్య విలువలు, రాజకీయ మర్యాదలు పక్కన పెట్టి మంత్రులపై వ్యక్తిగత స్థాయిలో చేసిన వ్యాఖ్యలు అసహ్యకరమైనవి. వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి" అని స్పష్టం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, రాము యాదవ్ బీజేపీలో చేరిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో పాటు రాము యాదవ్ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. పార్టీ విస్తరణలో భాగంగా వీరి చేరికతో స్థానిక నాయకత్వం ఉత్సాహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా బల్మూర్ మండలంలోని తోడళ్ళు గడ్డ గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ వి. నరేష్ యాదవ్ వారిని ఘనంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని నాయకులకు అభినందనలు తెలిపారు. పార్టీలో చేరిన అనంతరం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ, "ప్రజల సేవ కోసం, అభివృద్ధి కోసం బీజేపీని వేదికగా ఎంచుకున్నాను" అని పేర్కొన్నారు. బల్మూర్ మండల యువ నాయకులు రాము యాదవ్ కూడా ఈ సందర్భంలో మాట్లాడుతూ, "బల్మూర్ మండల అభివృద్ధే నా లక్ష్యం" అని తెలిపారు.పార్టీ నాయకులు కొత్తగా చేరిన నేతలతో కలిసి భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



# రైతు బీమా..కుటుంబానికి..ధీమా.

## వ్యవసాయ శాఖ అధికారిబి, రామకృష్ణ.



మద్దూరు::(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్టు:10::జూన్ 5, 2025వ సంవత్సరం వరకు కొత్తగా పట్టాపాస్ బుక్కు వచ్చిన రైతులు మరియు ఇప్పటివరకు రైతు బీమా ధరకాస్తు చేసుకొని రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని, సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, మండల వ్యవసాయ శాఖ అధికారి బి,రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. మరియు అదే విధంగా ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు అనగా (14 ఆగస్టు 1996 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన) రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తునకు అర్హులుగా ప్రకటించారు. ఇందుకు కావలసిన పత్రాలు 1).దరఖాస్తు ఫారం, 2).రైతు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, 3).ఆధార్ కార్డు జిరాక్స్, 4).సంబంధిత నామిని ఆధార్ కార్డు జిరాక్స్, ఇట్టి పత్రాలను జతపరిచి, మీకు దగ్గర్లో ఉన్న రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలన్నారు. రైతు బీమా దరఖాస్తులకు చివరి తేదీ 13 ఆగస్ట్ 2025 గా ప్రకటించారు, అదేవిధంగా ఇంతకుముందు రైతు బీమా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయడం అవసరం లేదని తెలియజేశారు.

# కేంద్ర మాజీ మంత్రి పి.శివ శంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు




మహబూబ్ నగర్ ఆగస్టు 10 ప్రజా గొంతుక న్యూస్ బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో భారత న్యాయ శిఖరం, పేదల బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీల ముద్దుబిడ్డ కేంద్ర మాజీ మంత్రి పి.శివశంకర్ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్,పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, తెలంగాణ ఉద్యమకారుల సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కె.శివన్న,బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ సాగర్, పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి సుకుమార్, మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దోమ వెంకటేష్, మహబూబ్ నగర్ వనజీవి రామానంద్, పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘ అధ్యక్షుడు తాయప్ప, నాయకులు వేణు గౌడ్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు..

# ధన్‌బాద్‌లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు




ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 10/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, ధన్‌బాద్ గ్రామం బోనాల సంబరాలతో సందడిగా మారింది. శ్రావణ మాసం సందర్భంగా గ్రామ పొలిమేరలో స్వయంభువుగా వెలసిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లికి గ్రామస్తులు అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు.ఈ వేడుకలో డోలు, డప్పుల వాయిద్యాలు, మేళ తాళాలు గ్రామ వీధుల్లో ప్రతిధ్వనించాయి. మహిళలంతా రకరకాల ప్రసాదాలతో నిండిన బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి సమర్పించారు. తమ ఇళ్లన్నీ అష్టైశ్వర్యాలతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో నిండి ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.గ్రామ పెద్దలైన కీర్తి రవీందర్, నాగేష్, సరయ్య, సీతారాములు, రచ్చ రవి, బంటి, సరేల సాయి, కడలి శ్రీనివాస్, నరేష్, శ్రీరాములు, రాము, నగేష్, జార్జి, ఈశ్వర్, నాగ, సౌజన్య, నాగలక్ష్మి, పద్మ, శివ శృతి నాయక్, తులసి, శ్రీదేవి నాయక్, కీర్తి రాజ్యలక్ష్మి, అశ్విని, సుజాత, శ్రీదేవి, భవ్య, తులసమ్మ, తార, తరుణి, మౌనశ్రీ, వంటి ప్రముఖులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి మేకను బలిగా సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ద్వారా గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి, తమ సంప్రదాయాలను, భక్తి భావనలను పునరుజ్జీవింపజేసుకున్నారు. ఈ వేడుక ధన్‌బాద్ గ్రామ ప్రజల ఆనందానికి, ఐకమత్యానికి నిలువుటద్దంలా నిలిచింది.

# పెద్దమ్మ దేవునికి బోనాల సమర్పించిన,లెంకలపల్లి భక్తులు:



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లికి ఆదివారం నాడు ఘనంగా ప్రజలు బోనాలు సమర్పించడం జరిగింది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు సాయంత్రం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారి దీవెనలు ,లెంకలపల్లి గ్రామ ప్రజలపై ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# త్వరలో హైద్రాబాద్ లో "జనగాం తపన" కవితా సంకలనం ఆవిష్కరణ





ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:సామాజిక స్పృహను కవనంగా మలిచిన సాహితి సేద్యంలో విరబూసిన పరిమళం "జనగాం తపన" కవితా సంకలనం.హైకోర్టు న్యాయవాది,రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య సంపాదకత్వంలో వెలువడనున్నది.పోరుగడ్డ జనగామ జిల్లాకు చెందిన 71 మంది సీనియర్,జూనియర్,వర్ధమాన కవులు,కవయిత్రుల కలాల నుండి జాలువారిన 100 కవిత,పాటలు 205 పేజీల్లో ముద్రించబడింది.సంకలనంలోని సాహిత్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ప్రముఖులు ఆచార్య మసన చెన్నప్ప,జస్టిస్ చంద్రకుమార్,డాక్టర్ బాణాల శ్రీనివాసరావు,డాక్టర్ తూర్పు మల్లారెడ్డి,జూలూరు గౌరిశంకర్,డాక్టర్ పి.పుల్లయ్య,డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య,కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి వారి వారి అభిప్రాయాలు,అభినందనలు అందించారు.ఆకర్షణీయమైన ముఖచిత్రం వేసి హైద్రాబాద్ శ్రీ అరబిందో %ఉ% మదర్ ఆరా పబ్లికేషన్స్ ప్రచురించింది.జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక సారథ్యంలో జి.కృష్ణ,పెట్లోజు సోమేశ్వరాచారి,అయిలా సోమనర్సింహచారి,లగిశెట్టి ప్రభాకర్,చిలుమోజు సాయికిరణ్,కొట్టె శ్రీలత సహా సంపాదకత్వంలో జనగాం తపన అక్షరం ఆయుధంగా మారి పుస్తకంగా రూపుదిద్దుకుంది.కవి డాక్టర్ వేముల సదానందం అక్షర దోషాలను సరిచేయడంలో కీలకపాత్ర పోషించారు.హైదరాబాద్ లో ఆవిష్కరణకు రంగం సిద్దమైంది.రాజదాని ఉద్యమాల అడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయం అడ్డగా ఆవిష్కరణ చేయడానికి అన్ని ఎర్పాట్లు చేస్తున్నది.ఆవిష్కరణ అనంతరం జనగామ జిల్లా కేంద్రంలో "జనగాం తపన" సంకలనం పరిచయసభ ఘనంగా నిర్వహించి కవులను సత్కరించడానికి ఐక్యవేదిక సిద్దమౌతుంది.జనగామ జిల్లా కేంద్రంలోని గణేష్ వాడలో కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో ఉగాది సందర్భంగా జరిగిన కవి,గాయక సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య వేదికపై జనగామ కవుల సాహిత్య సువాసనలను సృజనను పసిగట్టి తపన పేరుతో పుస్తకం ప్రచురిస్తానని ప్రజల సమక్షంలో ఇచ్చిన హామిని నిలుపుకొవడం పట్ల స్థానిక కవులు హర్షం వ్యక్తం చేశారు. జనగాం తపన సాహితిలోకంలో ఒక మైలురాయిగా మారనుంది.వ్యాసకర్త జి.కృష్ణ(జి.వై.గిరి పౌండేషన్)

# చేనేత కార్మికులందరికీ చేనేత భరోసా కల్పించాలి:



చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్. ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: ఎలాంటి షరతులు లేకుండా జియో టాక్ కలిగిన చేనేత కార్మికులందరికీ చేనేత భరోసా కల్పించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ అన్నారు. ఆదివారం గట్టుపల్ మండల కేంద్రంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం గట్టుప్ప ల మండల మహాసభ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కర్నాటి వెంకటేశం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేనేత కార్మికుల మరియు సహకార సంఘాల దగ్గర నిల్వ ఉన్న వస్త్రాలను ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో కొనుగోలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. చేనేత కార్మికుల మరియు సహకార సంఘాల ద్వారా నేసిన వస్త్రాలు మార్కెట్ సౌకర్యం లేక నిలువలు పేరుకపోయి ఉపాధి లేక నేసిన కూలి గిట్టుబాటు దాకా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. చేనేత సహకార సంఘాలు తీసుకున్న రుణాలను క్యాష్ క్రెడిట్ మాఫీ చేయాలని, చేనేత కార్మికులకు రుణం ఎంత ఉన్నా ప్రభుత్వం ఇస్తానన్న లక్ష రూపాయలను ఎలాంటి శరత్తులు లేకుండా అమలు చేయాలని ఆయన అన్నారు. రుణమాఫీ విషయంలో లక్ష రూపాయలకు పైగా రుణాలు ఉన్న ప్రభుత్వం మాఫీ చేస్తానని ఇంతవరకు మాఫీ చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ ప్రింట్ చీరలు తయారవుతున్న వాటిని అరికట్టి చేనేత కార్మికులను ఆదుకోవాలని ఆయన అన్నారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కర్నాటి మల్లేశం మాట్లాడుతూ,చేనేత కార్మికుల కుటుంబాలకు అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు. చేనేత కార్మికులకు 5 లక్షల రూపాయల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, చేనేత కేంద్రాలలో యారన్ డిపోలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. అర్హత కలిగిన చేనేత కార్మికులకు ఇల్లు లేని పేదలకు120 గజాల స్థలం ఇచ్చి కేంద్రంరూ. 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలు ఇచ్చి హౌస్ కం వర్క్ షెడ్ నిర్మాణం చేయాలని ఆయన అన్నారు. ఈ మండల మహాసభలోపై తీర్మాలను ఏకగ్రీవంగా తీర్మానం చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కర్నాటి మల్లేశం, కర్ణాటి వెంకటేశం, కందగట్ల గణేష్, భావండ్ల ఆంజనేయులు, చెరుపల్లి సత్యనారాయణ, పున్న కిషోర్, అందెం రాములు, చెరుపల్లి కృష్ణయ్య, మందుల శంకర్, కర్నాటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే.పైళ్ల శేఖర్ రెడ్డి.జన్మదిన వేడుకలు



వలిగొండ ఆగస్టు 10 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైల.శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంక రెడ్డి ఆధ్వర్యంలో.ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్. పట్టణ అధ్యక్షులు అప్రోచ్. కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి కాసుల కృష్ణ. వంగాల బిక్షపతి.పబ్బు స్వామి బలుగూరి నరేష్ రెడ్డి ఐటిపాముల సత్యనారాయణ కళ్లెం మారయ్య బూడిద పాపయ్య ఈతాప మల్లేశం పలుసం రాజు. కొంతం శ్రీనివాస్ గంగారం రమేష్. మోటే నరసింహ గోపాల్ కాటేపల్లి వెంకులు పోలే పాక బిక్షపతి చెవ్వ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# శ్రీ శిరిడిలో సాయి దర్శనం

రాష్ట్ర ప్రజలు, సిపిఐ నాయకులు%–%కార్యకర్తల సుఖశాంతుల కోసం–అన్నెపు ప్రభు ముదిరాజ్ ప్రత్యేక ప్రార్ధనలు ప్రజా గొంతుక/శంషాబాద్ శిరిడిలో భక్తుల కోరికలు తీర్చే సాయినాధుని సన్నిధిలో, భవన నిర్మాణ కార్మికుల రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, శంషాబాద్ మండల సిపిఐ సహాయ కార్యదర్శి అన్నెపు ప్రభు ముదిరాజ్ తన మిత్రబృందంతో కలిసి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గర్భగుడిలో సాయిబాబా మూలవిరాట స్వరూపాన్ని దర్శించుకొని, పుష్పార్చన, మంగళహారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ, “శ్రీ సాయిబాబా కృపతో తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో, చల్లగా, ఆనందంగా ఉండాలి. ముఖ్యంగా నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, కష్టపడి పనిచేసే భవన నిర్మాణ కార్మికులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, చల్లగా ఉండాలని కోరుకుంటున్నాను. అలాగే సిపిఐ పార్టీ అధినాయకులు, నాయకులు, కార్యకర్తలు కూడా సుఖశాంతులతో ఉండాలని, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ పార్టీకి ప్రజలు మరింత ఆదరణ ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నాను. సమాజంలో ఐక్యత, ప్రేమ, సేవాభావం పెరగాలి” అని తెలిపారు.ప్రభు మిత్రబృందంలోని సభ్యులు కూడా సాయి సేవలో భాగమై, దేశ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు. అనంతరం తీర్థప్రసాదం స్వీకరించి, ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి సాయి భజనల్లో పాల్గొన్నారు.






# బంజారా సంస్కృతిని ప్రతిబింబించే తీజ్ పండుగ

లంబాడీల సంస్కృతిని కాపాడటానికి అందరూ ముందుకు రావాలి %– మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ కడ్తాల్, ఆగస్టు 10(ప్రజా గొంతుక)బంజారాలు సాంప్రదాయంగా జరుపుకునే ప్రధాన పండుగల్లో తీజ్ ఒకటి. శ్రావణ మాసంలో పెళ్లి కాని బంజారా యువతులు తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు.ఆదివారం కడ్తాల్ మండలంలోని కొండ్రిగాని బోడు తండాలో తీజ్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ హాజరై భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, బంజారా జాతి అనాదిగా సాంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తోందని, భవిష్యత్ తరాలకు కూడా ఈ సంప్రదాయాలు అందించాల్సిన బాధ్యత అందరిదేనని సూచించారు.మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ, “సద్గురు సేవాలాల్ మహారాజ్ వారసులుగా లంబాడీలు తమ భాష, సంస్కృతి, ఆచారాలను కాపాడుకోవడం అత్యంత అవసరం. దేశవ్యాప్తంగా బంజారాలకు లిపి లేకపోయినా, వారి సంప్రదాయాల్లో ఎలాంటి మార్పు రాలేదు. అందరూ కలిసికట్టుగా ఈ పండుగలను జరుపుకోవాలి” అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్, నాయకులు పాండు నాయక్, శ్రీను నాయక్, శ్రీకాంత్ రాజు, కిషన్, దీప్లా నాగ్య, రేఖ్య, భిక్య, బలరాం, విగ్నేష్, రమేష్, భీమ, శ్రీను, రెడ్యా, దేవ్, లక్య, శివ నాయకులు, తండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# బౌరంపేట బంగారు మైసమ్మ తల్లి బోనాల వేడుకల్లో ఎమ్మెల్సీ

కుత్బుల్లాపూర్ ఆగస్టు 10 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి శ్రావణమాస బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ.... శ్రావణమాస బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, అర్కల అనంత స్వామి ముదిరాజ్, సాయి యాదవ్, షామీర్పేట్ హనుమంతరావు, కోర్ర శంకర్ నాయక్, 125 డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, సత్తి రెడ్డి, మహిపాల్ రెడ్డి, 24 వ వార్డు ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ఆకుల బాబు, రవీందర్ నాయక్, బైండ్ల గోపాల్, బాలకృష్ణ, విష్ణు, స్థానిక నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు రైతుబీమ కొరకు దరఖాస్తు చేసుకోవాలి :

చింతకాని మండల ఏవో మానస....ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగి అర్హత గల రైతులు రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని చింతకాని మండలం ఏవో మానస తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. కొత్తగా పాస్ట్ పుస్తకం పొందినవారు రైతు బీమాకు దరఖాస్తు చేసుకున్నట్లయితే ఏదైనా కారణాలవల్ల ఆ రైతు మరణించినట్లయితే నామినీకి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు రైతు బీమా పథకం కింద అందించబడతాయి.జూన్ 5, 2025 లోగా కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు రైతు బీమా కొరకు దరఖాస్తులు సమర్పించాలి. 14.08.1966 నుండి 14.08.2007 మధ్య జన్మించిన రైతులు( 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల రైతులు) మరియు రైతు బీమాకు గతంలో దరఖాస్తు చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే సంబంధిత ఏఈఓ లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుల సమర్పించడానికి ఆఖరి తేదీ ఆగస్టు 13,2025.దరఖాస్తు ఫారం తో పాటు భూమి పాస్ బుక్ జిరాక్స్ రైతు ఆధార్ కార్డు మరియు నామిని యొక్క ఆధార్ కార్డును జత పరిచి రైతు స్వయంగా సమర్పించవలెను. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు వారి వివరాలను సరిచూసుకొని ఏవేని మార్పులు చేర్పులు లేదా నామిని మార్పు మొదలైనవి ఉంటే ఆగస్టు 12, 2025 లోగా ఏఈఓ లను ను సంప్రదించగలరు.





# మానవత్వం చాటుకున్న ఎస్సై తుప్పరి శ్రీనివాస్:

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన ఇరుగంటి లచ్చయ్య గత కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. లచ్చయ్య కుటుంబం మొదటి నుండి నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయం తెలుసుకున్న వట్టిపల్లి గ్రామానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తుప్పరి శ్రీనివాస్ బాధ్యత కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో ఏ అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తనవంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆయన చేసిన సహాయానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. వట్టిపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. పట్టుదలతో ఉన్నత చదువులను చదువులు చదివి పోలీసులు ఎదిగిన శ్రీనివాస్ పుట్టిన ఊరును మర్చిపోలేదు . బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ఆయన వెంట సతీమణి పావని ,తండ్రి ముత్యాలు ,బాబాయ్ తుప్పరి వెంకటేష్, నరసింహ తదితరులు ఉన్నారు.

# ప్రధానమంత్రి భారతీయ జనఔషదీ పరియోజన ద్వారా చౌకగా వైద్యం

**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 10 ( ప్రజా గొంతుక )**



దేశవ్యాప్తంగా ఉన్న జన ఔషధీ కేంద్రాల ద్వారా లక్షలాది కుటుంబాలకు ఖరీదైన చికిత్స భారాన్ని తగ్గించి చౌకగా ప్రతి పౌరునికి అందుబాటులో ఉండే విధంగా విప్లవాత్మక కార్యక్రమాన్ని ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ పరియోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం విప్లవాత్మక కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదే వర్మ కొనియాడారు.ఆదివారం ఉప్పల్, హైదరాబాద్‌లో పీఎంబీఐ%–%లార్వెన్ జనఔషధి డిస్ట్రిబ్యూషన్ అండ్ మార్కెటింగ్ గిడ్డంగి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.....మన తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరునికి చవక, అందుబాటులో ఉండే, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలన్న లక్ష్యంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుందని అన్నారు.ప్రధాన్ మంత్రి భారతీయ జనఔషధి పరియోజన (%ాపీదీజీా%) అనేది ప్రజల ఆరోగ్య అవసరాలు, ఖరీదైన బ్రాండెడ్ ఔషధాల మధ్య ఉండే అంతరాన్ని తగ్గించే విప్లవాత్మక కార్యక్రమం అని గవర్నర్ అన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న జనఔషధి కేంద్రాల ద్వారా, లక్షలాది కుటుంబాలు ఖరీదైన చికిత్స భారాన్ని దాటవేసి, ఆరోగ్య ఖర్చుల్లో వేల కోట్లు ఆదా చేసుకోగలుగుతాయని గవర్నర్ తెలిపారు.మహాత్మా గాంధీ మాటల్లో చెప్పాలంటే, “బంగారం వెండి ముక్కల కంటే ఆరోగ్యం నిజమైన సంపద అని గవర్నర్ తెలిపారు.ఈ ఉప్పల్ గిడ్డంగి, తెలంగాణ జనఔషధి సరఫరా శ్రేణి యొక్క వెన్నెముకగా నిలుస్తుందని ఇది చవకైన మందులు, శస్త్రచికిత్సా పరికరాలను మన రాష్ట్రంలోని దూర ప్రాంతాలకూ వేగంగా, సమర్థవంతంగా చేరేలా చేస్తుందన్నారు.సుమారు 3,000 అవసరమైన ఔషధాలు, శస్త్ర చికిత్సా వస్తువులను నిల్వ చేసే సామర్థ్యంతో, ఈ సదుపాయం మన ప్రజలకు నిజమైన ప్రాణాధారంగా మారుతుందన్నారు.లార్వెన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ు ముఖ్యంగా వరుణ్ విహార్ మదుపడుగ, రాము మదుపడుగ లు ఈ మహోన్నత బాధ్యతను స్వీకరించినందుకు అభినందిస్తున్నాను. వారి నాయకత్వం, సామాజిక బాధ్యత కలిగిన వ్యాపారవేత్తలు దేశ సంక్షేమ కార్యక్రమాలను ఎలా బలపరచగలరో చూపిస్తుందన్నారు.డా. బి.ఆర్. అంబేద్కర్ మాటల్లో, “మనసు అభివృద్ధి మనుష్య జీవితపు పరమ లక్ష్యం కావాలి.” కానీ మంచి ఆరోగ్యం లేకుండా మనసు వికసించదని సూచించారు.ఈ ప్రాజెక్ట్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిబద్ధత కలిగిన ప్రైవేట్ భాగస్వాములు కలసి పనిచేస్తే ఎంతటి ఫలితాలు సాధించవచ్చో చూపిస్తుంది. ఇది ఉద్యోగాలను సృష్టిస్తుంది, చిన్న వ్యాపారవేత్తలకు అవకాశాలు ఇస్తుంది, జనరిక్ ఔషధాల నాణ్యతపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుందన్నారు.మనమందరం గుర్తుంచుకోవలసినది ఏంటంటే, చవకైన ఔషధం పొందడం ఒక విలాసం కాదుఅది మౌలిక హక్కు అని స్పష్టం చేశారు.డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం గారు చెప్పినట్లుగా, “ఆరోగ్యవంతమైన పౌరులపై ఆరోగ్యవంతమైన దేశం నిర్మితమవుతుంది.” అలాగే చవకైన గుండె శస్త్రచికిత్సా సేవలకు మార్గదర్శకుడైన డా. దేవి శెట్టి గారి మాటల్లో, “పరిష్కారం చవకగా లేకపోతే, అది పరిష్కారం కాదని పేర్కొన్నారు.ఒక సమాజం విలువ దాని బలహీనులను ఎలా కాపాడుతుందో దానిపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఆరోగ్యాన్ని అందుబాటులోకి తేవడం ద్వారా, మనం మరింత బలమైన, సమానత్వం కలిగిన భారతదేశాన్ని నిర్మిస్తున్నామన్నారు.ఈరోజు ఈ మైలురాయిని సాధించినందుకు పీఎంబీఐ, భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం, లార్వెన్ గ్రూప్, ఆరోగ్య సిబ్బంది మరియు వాలంటీర్లందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం నుండి ప్రేరణ పొంది, ఆదాయం ఎంతైనా సరే ప్రతి భారతీయుడికి నాణ్యమైన ఆరోగ్య సేవలు హక్కుగా లభించే భవిష్యత్తును నిర్మించడానికి మనమందరం కట్టుబడిగా పని చేద్దామన్నారు.ఈ కార్యక్రమానికి మహత్తర విజయం, దీర్ఘకాల ప్రభావం కలగాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు జి కిషన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



ప్రజ గొంతుక ప్రతినిధి:–మక్తల్:–బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్ఆదివారం నాడు నిర్వహించిన బీఎస్పీ పార్టీ నారాయణపేట జిల్లా కమిటీ సమీక్ష సమావేశం మక్తల్ లోని పార్టీ కార్యాలయం లో బీఎస్పీ జిల్లా ఇంచార్జి గువ్వల తిరుపతి గారి అధ్యక్షతన నిర్వహించిన ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్ గారు పాల్గొని ముందుగా మక్తల్ ,నారాయణపేట నియోజకవర్గ కమిటీల ను పునసమీక్షించారు సమావేశ అనంతరం పాత్రికేయుల సమావేశం ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని నాయకులకు,కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీలను ఎన్నికల ఓటు బ్యాంకు కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఓటమి భయంతో కాంగ్రెస్ బిజెపి పార్టీలు బీసీ సమాజాన్ని మభ్య పెడుతూ కాలయాపన చేస్తున్నాయని తెలియజేశారు.55 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ కి బీసీల రిజర్వేషన్లు గురించి ఆలోచన ఎందుకు రాలేదని మరి బిజెపి ఎందుకు అడ్డు పడుతోందని ఇక మీ యొక్క కుట్రల ను ప్రజలు గమనిస్తున్నారని తెలియజేశారు . రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలో ఎన్నికల్లో బీఎస్పీ పార్టీనీ ఆదరించి గెలిపించాలనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్ మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జి పాలెం వెంకటయ్య మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు కేవీ నరసింహ ఉపాధ్యక్షులు పరుశురాం ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి కోశాధికారి మల్లికార్జున్ మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ , చంద్రప్ప,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 11 ఆగస్టు 2025

# వంగవీడు గ్రామం లో జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు









మధిర మండలం వంగవీడు గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి ఆధ్వర్యంలో జవహర్ లిఫ్ట్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ ఎత్తిపోతలను ఆపండి రోజుకు 11 టిఎంసిలు తరలిస్తే నల్లగొండ ఖమ్మం జిల్లాల రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుంది. శ్రీశైలం ప్రాజెక్టు 25 రోజుల్లో ఖాళీ అవుతుంది గిరిజనులపై ఏమాత్రం ప్రేమ ఉన్న పోలవరం ఎత్తు తగ్గించండి ముంపు నుంచి రెండు లక్షల ఎకరాలను కాపాడండి బనకచర్లను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోము ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలకు 9 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు నా సెల్యూట్శ్రీశైలం ఎగువ భాగాన రోజుకు 11 టిఎంసిలు తరలిస్తున్న పోతిరెడ్డిపాడు ఎత్తిపోతలను వెంటనే నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబును కోరుతున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వాకిటి శ్రీహరి తో కలిసి మధిర మండలం వంగవీడు లో 630 కోట్లతో నిర్మించబోతున్న జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలవ ద్వారా రోజుకు ఒక టీఎంసీ విడుదల చేస్తేనే ఇన్ని లక్షల ఎకరాలు సాగు అవుతుంది పోతిరెడ్డిపాడు ద్వారా రోజుకు 11 టీఎంసీలు తరలించకపోతే ఉమ్మడి నల్లగొండ ఖమ్మం జిల్లాల రైతంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా రోజుకు 11 టిఎంసిలు తరలించడంతో శ్రీశైలం ప్రాజెక్టు కేవలం 25 రోజుల్లో ఖాళీ అవుతుందన్నారు. బనకచర్ల అడ్డుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఒకవైపు కేంద్రంతో మరోవైపు న్యాయస్థానాల్లో పోరాటం చేస్తున్నందుకు రాష్ట్ర ప్రజల పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. సీఎం ఉత్తమ్ కుమార్ రెడ్డి నిటారుగా నిలబడడంతోనే బనకచర్ల, శ్రీశైలం లిఫ్ట్ ఆగిపోయాయి అన్నారు. ఎడమ కాలువ రైతుల పక్షాన వారిద్దరికీ ధన్యవాదాలు అని డిప్యూటీ సీఎం తెలిపారు. నీటి పోరాటంలో సీఎం రేవంత్ రెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి నిలబడి కలబడతాం అన్నారు. భద్రాచలం డివిజన్లోని గిరిజనులు నివసించే ఏడు మండలాలను పక్కకు పెట్టాలని నాడు సోనియాగాంధీకి విజ్ఞప్తి చేయగా చట్టంలోంచి ఆ ఏడు మండలాలను మినహాయించారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఆ తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ కలిసి దొంగ చాటుగా ఆర్డినెన్స్ తెచ్చాయి అన్నారు. ఆర్డినెన్స్ ఇవ్వడం ద్వారా గిరిజనులకు సంబంధించిన రెండు లక్షల ఎకరాలు పోలవరానికి ధారాధత్తం చేశారని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గిరిజనులపై ఏమాత్రం ప్రేమ ఉన్న ఏపీ సీఎం పోలవరం ఎత్తు తగ్గించి రెండు లక్షల ఎకరాలను కాపాడాలి అని డిప్యూటీ డిమాండ్ చేశారు. గోదావరి ఎగువగ భాగాన మా ప్రాజెక్టులు పూర్తి అయిన తర్వాత నికర జలాలు వరద జలాల వాటా తేలిన తర్వాతే బనకచర్ల ప్రస్తావన తీసుకురావాలని డిప్యూటీ సీఎం అన్నారు. 2018 ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో మధిర నుంచి తాను భద్రాచలం నుంచి పొడేం వీరయ్య ఇద్దరమే గెలిచామని ఆ సమయంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వారే ఒక ఎమ్మెల్యేగా భావించి కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించారు, మొన్నటి సాధారణ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలకు గాను 9 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు నా సెల్యూట్ అని డిప్యూటీ సీఎం అన్నారు. జవహర్ జాలిముడి ఎత్తిపోతల పథకం కోసం పది సంవత్సరాలపాటు ప్రతి సందర్భంలో అసెంబ్లీలో ప్రస్తావించిన ఈ ప్రాంత ప్రజల గుండె చప్పుడును టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు అన్నారు. మధిర నియోజకవర్గంలో అయకట్టు చివరి ప్రాంత రైతుల బాధలు భావోద్రేకంతో కూడినవని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర నియోజకవర్గంలోని 30 గ్రామాలకు సాగునీరు రావాలంటే మూడవ జోన్ లోని ఆంధ్ర ప్రాంతానికి వెళ్లి తిరిగి రావాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు. ఆంధ్ర ప్రాంతానికి వెళ్లిన సాగునీరు తిరిగి మదిర నియోజకవర్గానికి రావాలంటే సాధ్యమయ్యే పరిస్థితి ఉండేది కాదు అన్నారు. సాగర్ మూడో జోన్ లోని మధిర నియోజకవర్గం గ్రామాలను సాగర్ రెండవ పరిధిలోకి తీసుకువచ్చేందుకు సీఎం గా కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు తాను ప్రయత్నించానని డిప్యూటీ సీఎం వివరించారు. సర్వే, నిధుల మంజూరు అన్ని పనులు చివరి దశకు చేరిన ఆనాడు తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఆ పని అపరిస్మృతంగానే ఉండిపోయింది అన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ 10 సంవత్సరాలు ఈ సమస్యను ఎన్నిసార్లు లేవు నెత్తిన పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుదీర్ఘకాలం పిసిసి అధ్యక్షుడిగా పని చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సాగర్ ఎడమ కాలువ పరిధిలో జరుగుతున్న అన్యాయంపై ఆనాడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ విషయాలన్నీ గమనంలో పెట్టుకున్న ఉత్తంకుమార్ రెడ్డి మధిర నియోజకవర్గం లోని గ్రామాలను రెండవ జోన్ లోకి మార్చడం ఈ ప్రాంత ప్రజల సాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు 600 కోట్లతో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే జవహర్ ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వడం పట్ల డిప్యూటీ సీఎం అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. మధిర నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉండగా ప్రతి రెండు మండలాల మధ్యన ఒక ఏరు పారుతుండడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆ నీటి వనరులను వినియోగించుకొని కట్టలేరు జాలిముడి ప్రాజెక్టులు నిర్మించుకున్నాం, ఈరోజు జవహర్ ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించుకున్నామని తెలిపారు. మహానుభావుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించక ముందు ఖమ్మం జిల్లాలో జొన్నలు కందులు బుడం దోసకాయ పండించేవారు, ఇప్పుడు ఎడమ కాలువకు సాగర్ నీళ్లు రాకపోతే ఖమ్మం జిల్లాలోని పాలేరు నుంచి సత్తుపల్లి వరకు రైతులు తిరిగి జొన్నలు కందులు పండించాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు ఏఎంసి వైస్ చైర్మన్ వంగవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి సత్యనారాయణ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు నియోజకవర్గంలో గల ఐదు మండలాల అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ల. పితామహుడు. పంజాల. శివ శంకర్




ప్రజా గొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్. మున్నూరు కాపు జాతిపిత...దేశం గర్వించదగ్గ మహనీయులు,సిక్కిం ,కేరళ మాజీ గవర్నర్...కేంద్ర మాజీ మంత్రివర్యులు...హైకోర్టు న్యాయమూర్తి...పెద్దలు... కీర్తిశేషులు...శ్రీ పుంజాల శివశంకర్ గారి ప్రత్యేక సంచికను మున్నూరు కాపు మాస ఆధ్వర్యంలో 2017 లో ఆవిష్కరించడం జరిగినది. నేడు ఆగస్టు 10 వారి జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ.. వారి ఆశయసాధనకు నేటి మున్నూరు కాపు సంఘాలు ముందుకు సాగాలని కోరుకుంటూ కృతజ్ఞతలతో కోల జనార్ధన్ పటేల్ (సీనియర్ జర్నలిస్ట్) ఎడిటర్ అండ్ వ్యవస్థాపకులు మున్నూరు కాపు మాసపత్రిక, పటేల్స్ మాట్రిమోనీ తెలంగాణ, 9949255000.ఆఫీస్: (9866010868) సూచన : నేడు ఆగస్టు 10 శివశంకర్ గారి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చే హైదరాబాదులో రవీంద్ర భారతి తో పాటు పలు కాపు, మున్నూరు కాపు సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నేడు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల ఫోటోలు మరియు వివరాలు ఈరోజు సాయంత్రం వరకు ఈ క్రింది నెంబర్ కు 9949255000 వాట్సప్ చేయగలరు



# బిజెపిని గద్దె దించాలి

జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివలిగొండ ఆగస్టు 10 ప్రజా గొంతుక ప్రతినిధి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకుండా చట్టబద్ధత కల్పించకుండా వ్యతిరేకంగా మాట్లాడుతున్న బిజెపిని గద్దె.దించాలి అని. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు ఆయన ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా అమలుకు చట్టం చేయకుండా వాటికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న బీజేపీపై సామాజిక వర్గాలు చైతన్యమై ఢిల్లీ గద్దెనించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది మంది ఎంపీలు గెలిచి నోరు మెదపక పాకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేది లేదంటూ మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అని వెంటనే బీసీలకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ మల్లు లక్ష్మి కొండమడుగు నరసింహ స్కైలాబ్ కోట రమేష్ జిల్లేల పెంటయ్య మద్దెల రాజయ్య వలిగొండ మండల కార్యదర్శి సిరిపంగి స్వామి శ్రీరాములు సురేష్ వెంకటేష్ రాజు రామస్వామి వెంకులు ఈర్ల రాములు తదితరులు పాల్గొన్నారు



# నర్సప్పగూడలో ఎస్బీఐ ఆధ్వర్యంలో జెన్ సురక్ష


ఇన్సూరెన్స్ అవగాహన కార్యక్రమంమహిళా సంఘం సభ్యులు ఆర్థిక క్రమశిక్షణలో ఆదర్శం నందిగామ, ఆగస్టు 10 (ప్రజా గొంతుక):రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని నర్సప్పగూడ గ్రామంలో ఎస్బీఐ బ్యాంక్ తిమ్మాపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో 'జెన్ సురక్ష ఇన్సూరెన్స్' పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్బీఐ (ఆర్ ఎం) నితీష్ కుమార్ మాట్లాడుతూ, "ఎస్బీఐ బ్యాంక్లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. గ్రామంలోని మహిళా సంఘం సభ్యులు, రైతులు కేవైసీ పూర్తి చేసుకోవడంతో పాటు ఇన్సూరెన్స్ సదుపాయం పొందుతున్నారు" అని తెలిపారు.అలాగే మహిళా సంఘం సభ్యులు బ్యాంక్ నుండి రుణాలు తీసుకుని సమయానికి చెల్లింపులు చేస్తూ మంచి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నారని ఆయన అభినందించారు.కార్యక్రమంలో ఏఎల్డీఎం సుశీల్ కుమార్, ఏజీఎం విద్యాధర్, ఇతర బ్యాంక్ మేనేజర్లు, డీఆర్డీఏ మండల ఏపీఎం భగవంతు, సీసీ అరుణ, వీవో ఏ. శోభారాణి, సిఎఫ్ఎల్ నవనీత, మహిళా సంఘం అధ్యక్షురాలు సువర్ణ, ఆశా వర్కర్లు ఎం. లక్ష్మి, బి. లక్ష్మి, మాజీ సర్పంచ్ జి. అశోక్, కావలి కృష్ణ, ఉపసర్పంచులు శేఖర్, రవి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మర్రిగూడ రైతు బీమా దరఖాస్తులు ప్రారంభం.

మర్రిగూడ మండల వ్యవసాయ అధికారి సహా స్:(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మర్రిగూడ మండలంలో కొత్తగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సహన్ తెలిపారు. 2025. 26 సంవత్సరానికి సంబంధించిన రైతు బీమా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు పట్టాదారు పాస్ బుక్స్ లు, ఆధార్, నామిని ఆధార్, దరఖాస్తు ఫారంతో తమ క్లస్టర్ వ్యవసాయ అధికారిని సాంప్రదించాలని మర్రిగూడ మండల వ్యవసాయ అధికారి సహన్ కోరారు. దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు13వ, తేదీ చివరి తేదీ అని తెలిపారు.





# ఘనంగా ముత్యాలమ్మ జాతర

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామంలోని ఘనంగా ముత్యాలమ్మ తల్లి జాతర గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు పారా వెంకట మోహన్ రావు కందుల పాపారావు మల్లాది లింగయ్య మరీదు వీరబాబు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు బరకయ్య సిపిఎం పార్టీ సభ్యుడు బుంగ ఆంజనేయులు టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మరీదు తిరపయ్య బిజెపి పార్టీ నాయకుడు దొంతబోయిన వెంకట్రావు దొంతుబోయిన సురేష్ మరియు గ్రామస్తుల సహకారంతో ముత్యాలమ్మ జాతరను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు ప్రసాద నైవేద్యాలు అమ్మవారికి సమర్పించి మొక్కులు మొక్కుకున్నారు. అలాగే గ్రామంలో ప్రతి ఒక్కరు శాంతి సౌభాగ్యాలతో పాడిపంటలతో సంతోషంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దొంతుబోయిన సురేష్ కుటుంబ సభ్యులు నాగవాణి సాయి రమ్య ప్రదీప్ బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు10:మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామం గోత్రాల నరహరి అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకున్నందున వారికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కు నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు మహమ్మద్ లాయక్ చెక్కు అందజేయడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నుంచి 5,000రూపాయలు ఆర్థిక సాయం

కడ్తాల్, ఆగస్టు 10 (ప్రజా గొంతుక):కడ్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన ఆవునిగొని కృష్ణయ్య గౌడ్ శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి కృష్ణయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు.దశరథ్ నాయక్, కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కృష్ణయ్య దశదిన కర్మలో పాల్గొని, "కృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని" ప్రార్థించారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రంగయ్య, వసంత నాయకులు రమేష్, మల్లేష్, రవి, రామచంద్రయ్య, రాములు, రాజు, శ్రీను, కృష్ణయ్య, చందు, శ్రీకాంత్, కిషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొడకంచి శ్రీనివాస్ గౌడును పరామర్శించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 10 మెదక్ జిల్లా. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ తల్లిగారు కొడకాంచి బాలమణి గత మూడు రోజుల క్రిందట రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, శివంపేట మండల కేంద్రంలోని కొడకంచి శ్రీనివాస్ గౌడ్ స్వగృహానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, రవీందర్ గౌడ్, నరసింహ గౌడ్, గణేష్ గౌడ్, అరుణ్ గౌడ్, అశోక్ గౌడ్, శివ ప్రసాద్ గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.




## ఘనంగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 10 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ జన్మదినం సందర్భంగా వారి నివాసంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు సాల్వతో సత్కరించి, మొక్కలను బహుకరించి, కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కామ్రేడ్ కూరపాటి సత్యం కి సిపిఎం ఘన నివాళి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు మధిర మండలం మల్లారం గ్రామవాసి కూరపాటి సత్యం అనారోగ్యంతో అమరులయ్యారు. వారి మృతి సిపిఎం పార్టీ కార్యకర్తల్లో తీవ్ర బాధను కలిగించింది. మల్లారం మరియు పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు కూరపాటి సత్య సుపరిచితులు పార్టీ కోసం ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిన నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమని సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మందా సైదులు అన్నారు. కూరపాటి సత్యం మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలియజేశారు.

## బోనమెత్తిన పిలుట్ల గ్రామ ఆడపడుచులు, ప్రజానికం.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 10: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో గ్రామదేవతలకు బోనాలు, తీయడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈ సంవత్సరం కూడా గ్రామదేవతలకు, ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో, అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించి, అమ్మవారికి ఓడి బియ్యం, కోడిపుంజులు, మేకపోతులు, గొర్రెపోతులు అమ్మవారికి బలి ఇవ్వడం జరుగుతుంది. గ్రామంలోని పెద్ద చిన్న,ధనిక పేద, అని తారతమ్యం లేకుండా అమ్మవారికి వైభవవేతంగా బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గ్రామదేవతలను ఆడపడుచులు మొక్కులు చెల్లించి, గ్రామాన్ని చల్లగా చూడాలని, గ్రామ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో, పాడి పంటలతో, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని ఆరాధిస్తారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి. ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్. కాంగ్రెస్ నాయకులు బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్,వైస్ చైర్మన్ మంగళపర్తి స్వామి యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నగేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హంసాన్పల్లి రాఘవరెడ్డి, చిరంజీవులు బోయి సంగం అధ్యక్షులు బండారి వెంకటేష్, బండారి సాయి కిరణ్, బండారి శ్రీకాంత్, బాసంపల్లి నర్సింలు, గాండ్ల ఆంజనేయులు, బండారి ప్రవీణ్,బండారి రమేష్, బండారి క్రాంతి, మధ్యర్ల రాజు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ,నాయకులు,కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదవర్గాలను ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 10 భద్రాద్రి కొత్తగూడెం: ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు, పేదవర్గాలకు వైద్యాన్ని అందించేందుకు ముందుకురావడం అభినందనీయమని, ఆర్థిక స్తోమత లేని ప్రతి ఒక్కరు వివిధ సంస్థలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం వారు పట్టణంలోని కెసిఓఏ క్లబ్బులో ఆదివారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సరైన వైద్యం అందక, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించే స్తోమత లేక అనారోగ్యంతో తమ జీవితాలను గడుపుతున్నారని, కొందరు ప్రాణాలు వదులుతున్నారని, ఈ పరిస్థితిలో కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్యులు మానవీయకోణంలో పేదలకు వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. వైద్యాన్ని వ్యాపారకోణంలో మలుచుకునే విధానానికి స్వస్తిపలకాలని సూచించారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఆ దిశగా అడుగులువేయడం అభినందనీయమని, ఈసిజి, టూడీ ఏకో, జిఆర్బిఎస్, లిపిడ్ ప్రొఫైల్ తదితర విలువైన సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకురావడాన్ని స్వాగతిస్తున్నామని, భవిషత్తులో మరిన్ని సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, శిభిరం కోఆర్డినేటర్ డాక్టర్ వి సూర్యప్రకాశరావు, స్థానిక వైద్యులు నాగరాజు, బిఎస్ఎన్ఎల్ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు హాజరైన పబ్బ మహేష్ గుప్తా.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 10:మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, అంసన్పల్లి నరసింహారెడ్డి లు అమ్మవారిని దర్శించుకున తరువాత ఇరువురిని ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి పిల్లి శివకుమార్, వైస్ చైర్మన్ మంగల్పర్తి స్వామి యాదవ్,శాలువతో సత్కరించి గ్రామ పెద్దలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలు బాగుండాలని ప్రత్యేక పూజలు



భువనగిరి ఆగస్టు 10 ప్రజా గొంతుక ప్రతినిధి యాదాద్రి.భువనగిరి జిల్లాలోని ప్రజలందరూ బాగుండాలని వలిగొండ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ వాకిటి శరత్ పవన్ రెడ్డి తుమ్మల కృష్ణారెడ్డి జంగారెడ్డి నరేందర్ రెడ్డి బుర్ర నరసింహ అంజయ్య బాలరాజు మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా సినీ హీరో మహేష్ బాబు 50 వ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన సినీ హీరో మహేష్ బాబు అభిమానులు ఆయన 50 వ పుట్టినరోజు సందర్భంగా బోనకల్లు లోని శాంతి నిలయం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కేక్ కటింగ్ చేసిన అనంతరం అభిమానులు మాట్లాడుతూ 4700 పైగా చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు చేయించి, రెండు గ్రామాలు దత్తత తీసుకుని మానవత్వం చాటుకుని ఎంతోమందికి స్ఫూర్తిగా తమ హీరో నిలిచారని వారు కొనియాడారు. గత ఐదు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గతంలో ఘనంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికీ ఎంతోమంది ఆదర్శంగా తీసుకుని తమ వంతుగా సాయం చేస్తున్నారని ఇంకా అనేకమంది స్పాన్సర్లు సిద్ధంగా ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో దారెల్లి క్రాంతి అనిల్ అశోక్ రామారావు ఎస్ కె నాగుల్ మీరా జగదీశ్ మాగం శివ పులిపాటి మహేష్ రాము తదితరులు పాల్గొన్నారు.









## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు గౌరవనీయులు ఎం ఎల్ ఏ మట్ట రాఘమై దయనంద్ ముఖ్య అనుచరులు రేపాకుల రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేకు కటింగ్ పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు రామకృష్ణ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 11 ఆగస్టు 2025

# బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం. రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతీ కిరణ్ బునేటి.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):మహాసంపర్క్ అభియాన్ లో భాగంగా ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి భారత ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, అభివృద్ధిపనులు,సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కలిపించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు,నెరవేర్చని హామీలపై ప్రజలకు వివరించటం జరిగింది.ఈ సందర్భంగా కరణం ప్రహ్లాద్ రావు,బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బునేటి మాట్లాడుతూ సుమారుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వేసినట్లు కాంగ్రెస్ పార్టీ యొక్క విధానం ఉందని అన్నారు.కాంగ్రెస్ అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడంలో తెలంగాణ కాంగ్రెస్ దేశంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందని అన్నారు. మహిళలకు 2500 ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేశారని, ఆసరా పింఛన్లు పెంచుతామని వృద్ధులను మోసం చేశారని,రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకెళ్తుందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు ఉన్నారు.






## వివాహ వేడుకలో పాల్గొన్న మర్రిగూడ మండల

# మాజీ జెడ్పిటిసి పాశంసురేందర్ రెడ్డి:

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: మర్రిగూడ మండలం కుదాబక్షిపల్లి గ్రామానికి చెందిన రమావత్ జయమ్మ కూతురు వివాహంలో మర్రిగూడ మండల మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్రెడ్డిపాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.వారితోపాటు కుదాబక్షపల్లి గ్రామ శాఖ ఊరి పక్క జంగయ్య, పందుల పాండు గౌడ్, పంతులు శర్మ , వీరమల్ల బుచ్చి రాములు,మొహమ్మద్ జావిద్, మైలారపు గిరి, హనుమంతు, ఆంబోత్ పాండు, నాంపల్లి రాజు, బుర్కలి రాములు, చింతల శ్రీనివాస్, మాధగోని లింగం, బట్టు రవి, నకరికంటి జంగయ్య, లెంకలపల్లి రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వవిద్యార్థులసమ్మేళనం

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు10//హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999- 2000. సంవత్సరానికి చెందిన బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు నవాబ్ రెడ్డి,నర్సింలు, విఠల్, శివ నందం .రాములు, శ్రీనివాస్, అటెండర్ అఫ్జల్ లను శాలువాలతో సన్మానించి మెమోంటో తో ఘనంగా సత్కరించారు.25సంవత్సరాల క్రితం వారి పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఉపాధ్యాయులతో సంతోషంగా గడిపారు.చాలా రోజుల తర్వాత అందరు ఒకేచోట కలుసుకుని ఒకరికి ఒకరు వారు వారి యోగక్షేమాలు తెలుసుకొని రోజంతా సరదాగా గడిపారు. అనంతరం తమ తమ గురువులతో పాటు కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో .గౌస్ పాషా. జగదీష్.మాణిక్ శర్మ,,వినయ్ అజిత్ మైపాల్ రామకృష్ణ. నవీన్ మహమ్మద్ ఖాన్ నసీర్ పాషా, యాసిన్ ఖాన్. శ్రీధర్ గౌడ్ యాదగిరి కృష్ణ గౌడ్. నాగేందర్. రఘు. ప్రవీణ్. శేఖర్ భద్రప్ప ఆంజనేయులు శంకర్ బ్రహ్మం. నయీమ్. సత్యనారాయణ.విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ మైన్స్ కొత్త ఉద్యోగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

# కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ఆదివారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మందమారి బి వన్ ఆఫీసులో చెన్నూరు నియోజకవర్గం అధికారులు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, రోడ్లు డ్రైనేజీలు పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పై పంచాయతీ రాజ్,మున్సిపల్,రెవిన్యూ అధికారులతో రివ్యూ మీటింగ్. నిర్వహించినారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోలేదువిద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది.అధికారంలో కి వచ్చిన వెంటనే 10 వేల టీచర్స్ పోస్టులు భర్తీచేశాం.నియోజకవర్గంలో 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్లో తీసుకువచ్చాం ప్రభుత్వ పాఠశాలలు ,కళాశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ బాగుందని ఈ ఆకా డామిక్ ఇయర్లో 70 శాతం అడ్మిషన్లు పెరిగింది.సింగరేణి సంస్థలో కొత్త గనులు కొత్త ఉద్యోగాలు తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది..కొత్త గనుల టెండర్ లో సింగరేణి సంస్థ టెండర్ లో పాల్గొనే లా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది.స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేవిధంగా చర్యలు చేపడుతున్నాం.బీహార్ లో ఒక్కొక్క నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు నమోదు అయ్యాయని రాహుల్ గాంధీ మీడియా ముందు ప్రవేశపెట్టారు.ఎలక్షన్ కు సంబంధించిన ఓటర్ జాబితాను ఇవ్వమని ఎలక్షన్ కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే ఎలక్షన్ కమిషన్ డేటా డిలీట్ చేశామని చెప్పడం నిద్దూరంగా ఉంది.తెలంగాణ ప్రజల సొంతింటి కల ఆకాంక్షను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తున్నాం.చెన్నూరులో 3800 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం.చెన్నూరు నియోజక వర్గ ప్రజలకు తాగి నీటి కష్టాలను తీర్చేందుకు 100 కోట్లతో అమృత్ స్కీమ్ పనులు కొనసాగుతున్నాయి.చెన్నూరు నియోజక వర్గంలో ఇసుక మాఫియా,భూదందాలకు చెక్ పెట్టినం.లక్ష కోట్ల తో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమీషన్ లకే పరిమితమైంది. కానీ అవే లక్ష కోట్లతో తెలంగాణలోని నీరు పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు వచ్చేవి.కేవలం కమిషన్ల కోసమే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్టింది.దేశంలో ఎన్నికల సరళినీ ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పద్ధతిలో కొనసాగించాలని ఎన్నిల కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే బిజెపి తప్పు పడుతుంది.ఈవీఎం మిషన్లు ఎన్నికల సమయంలో హ్యాక్ అవుతున్నాయి.ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో అవకతవకలకు తావులేకుండా బ్యాలెట్ పద్ధతి నీ ప్రవేశ పెట్టాలని అన్ని పార్టీలు కోరుతున్నాయి. అని ఈ సందర్భంగా పేర్కొన్నారు



# అత్యాధునిక మిషన్ తో

# అల్ట్రా సౌండ్ స్కాన్ సేవలు

సూర్యాపేటలో ఐశ్వర్య స్కానింగ్ సెంటర్ ప్రారంభంఐశ్వర్య స్కానింగ్ సెంటర్ ను ఆదరించాలి-డాక్టర్ కె.ఐశ్వర్య ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు10) సూర్యాపేట : అత్యాధునిక సాంసంగ్ వీ8 అల్ట్రా సౌండ్ మిషన్ తో తాము అందించే స్కానింగ్ సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఐశ్వర్య స్కానింగ్ సెంటర్ డాక్టర్ కె.ఐశ్వర్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ రోడ్డు నెంబర్ వన్ లో డాక్టర్ కె.ఐశ్వర్య ఎంబిబిఎస్ ఎండీ రేడియాలజీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐశ్వర్య స్కానింగ్ సెంటర్ ను డాక్టర్ రాజ్ కుమార్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రకాల వైద్య పరిస్థితులను నిర్ధారించడానికి, చికిత్స ప్రణాళికను రూపొందించడానికి స్కానింగ్ సహాయపడుతుందని అన్నారు.తమ స్కానింగ్ సెంటర్ లో అన్ని రకాల అల్ట్రా సౌండ్ స్కానింగ్ టెస్టులు చేయనున్నట్లు తెలిపారు.సూర్యాపేటలో అత్యాధునిక సాంసంగ్ వీ8 అల్ట్రా సౌండ్ మిషన్ తో స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా తాము నూతనంగా ఏర్పాటు చేసిన ఐశ్వర్య స్కానింగ్ సెంటర్ ను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్ గౌడ్, కుక్కడపు శ్రీనివాస్, మానసాని రామ్మూర్తి, మేనేజ్మెంట్ మానుపురి సాయి కుమార్,పులి అచ్యుత రామశర్మ, పులి రోహిత్ శర్మ, శివ, పూజ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 13లోపు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి ఏ దేవకుమార్ప్రజాగొంతుక( మెదక్ ప్రతి నిది ఆగస్ట్ 10)తమ కొత్త పట్టా పాస్‌బుక్‌లతో ఈనెల 13లోపు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయశాఖ సూచించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి, జూన్ 5 వరకు కొత్త పాస్‌బుక్‌లు పొందిన రైతులు రైతుబీమా పథకం-2025 పాలసీలో చేరడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏఈవోలు రైతుబీమా వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపడతారని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు.

# ఎంపీ వద్దిరాజు ఇనుగుర్తి

## వాస్తవ్యురాలు గంజి కళావతికి పరామర్శ



ప్రజా గొంతుక /హన్మకొండ/ ఆగస్టు /10రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాస్తవ్యులు గంజి రాజేందర్ రెడ్డి తల్లి కళావతి అనారోగ్యంతో హన్మకొండ సుబేదారిలోని రోహిణి ఆస్పత్రిలో చేరారు.సమాచారం తెలియగానే ఎంపీ రవిచంద్ర ఆదివారం మధ్యాహ్నం ఆస్పత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు.కళావతి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవల గురించి ఆమె కుమారుడు రాజేందర్ రెడ్డి,కోడలు శోభారాణిలను ఎంపీ రవిచంద్ర అడిగి తెలుసుకుని, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆమెకు మరింత మెరుగైన వైద్య సేవలు, చికిత్స అందించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు డాక్టర్లను కోరారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట వద్దిరాజు రమేష్ ఉన్నారు.



# వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అధ్యక్షతన పాలకవర్గ సాధారణ సమావేశము ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో మార్కెట్ యార్డ్ చౌటుప్పల్ అభివృద్ధిలో భాగంగా మార్కెట్ యార్డ్ బయటి భాగంలో గల కమర్షియల్ షాప్స్ మరల రీటెండర్ వేసి మార్కెట్ ఆదాయమును పెంచాలని చౌటుప్పల్ మార్కెట్ యార్డ్ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కమిటీ ఆధ్వర్యంలో తీర్మానించి ఆమోదించడం జరిగింది. అలాగే రైతులకు ఉపయోగాలు చౌటుప్పల్ మార్కెట్ కు వచ్చినటువంటి కార్పాలిన్లు మరియు ధాన్యమును ఆరబెట్టు యంత్రమును పరిశీలించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ రఘు మారెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయ వెంకటేష్ కరెంటోతు శంకర్ నాయక్ ఢిల్లీ చంద్రకళ మహమ్మద్ గౌస్ ఖాన్ చీమల వెంకట్ రెడ్డి పబ్బు శ్రీకాంత్ గౌడ్ వెంకటేష్ గౌడ్ దాచేపల్లి విజయ్ కుమార్ గజ్జల కృష్ణమూర్తి మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు గడువు

# తేదీలోగా త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలీ



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది ఆగస్ట్ 10)ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో బోధన్ రోడ్ లో గాంధీనగర్ ఏరియాలో గల ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ముందుగా నిర్మాణ పనులపై కలెక్టర్ మ్యాప్ పరిశీలిస్తూ సంబంధిత కాంట్రాక్టర్ ను పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు., నవంబర్ నాటికి నిర్దేశిత గడువు తేదీలోగా పనులుపూర్తి చేయాలని ఈఈపిఆర్ ని ఆదేశించారు.

# నే ర్మట నుంచి శేరిగూడ వరకు బీటి రోడ్డు వేయాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి ధనంజయ.




ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ (చండూర్): నల్గొండ జిల్లా చండూరు మండలం నే ర్మట గ్రామం నుంచి శేరిగూడ వరకు బీటీ రోడ్డు వేయాలని సిపిఎం చండూరు మండలం కార్యదర్శి జేరిపోతుల ధనంజయ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం నే ర్మట గ్రామంలో సిపిఎం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ,నే ర్మట గ్రామం నుండి శేరిగూడెం కు వెళ్లాలంటేరోడ్డుపై ప్రయాణికులు , పాదాచార్యులు ఇబ్బందులకు గురువుతున్నారని ప్రజలు ఒక ప్రకటనలో తెలిపారు.వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి.



ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 10)మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలంలోని చీకోడ్ సొసైటీ చైర్మన్. దత్తు తమ్ముడు సంగమేశ్వర్ మౌనిక పిల్లల పుట్టు పంచల కార్యక్రమం ఆదివారం మెదక్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి హాజరై పిల్లలను ఆశీర్వదించారు.వీరితోపాటు పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, చీకోడ్ సొసైటీ చైర్మన్. దత్తు.మాజీ సర్పంచ్ లు నవీన్ గౌడ్, బద్రి.మల్లేశం, శ్రీకాంత్ రెడ్డి,తిరుపతి రెడ్డి, నాయకులు కొత్త. వెంకటేశం, తదితరులు ఉన్నారు.



# సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్


ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణం ఆదివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మహాసభలు ఈ నెల 20 నుంచి 22 వరకు మేడ్చల్‌లో జరుగనున్నాయి. జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ డి.రాజా ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. అన్ని వర్గాల ప్రజలు మహాసభల విజయవంతానికి సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, డూప్లికేట్ ఓట్ల దొంగ భారతీయ జనతా పార్టీ అని స్పష్టంగా బహిర్గతమైంది. ఒక వ్యక్తి పేరుపై 4 నుంచి 16 ఓట్లు ఉండటం, ఇంటి నెంబర్ '0-000'గా ఉన్న పదుల సంఖ్యలో ఓట్లు ఉండటం, ఒకే ఇంటి నెంబర్‌పై పదుల సంఖ్యలో ఓట్లు ఉండటంఇది బీజేపీ సృష్టించిన దొంగ ఓట్ల కుట్రకు నిదర్శనం. కేంద్ర ఎన్నికల కమిషన్ కనుసన్నల్లో ఈ అక్రమాలు జరిగాయి" అని ఆరోపించారు.దొంగ ఓట్ల ద్వారా పదేపదే అధికారంలోకి రావడం బీజేపీ లక్ష్యమని, ప్రజలందరూ ఈ అక్రమాల సృష్టికర్తలైన బీజేపీ ప్రభుత్వాన్ని భర్తరాఫ్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, ఇప్పకాయల లింగయ్య, ముస్కే సమ్మయ్య, మిరియాల రాజేశ్వర్ రావు, కొట్టే కిషన్ రావు, దుర్గా రాజు, దేవీ పోచన్న, సాంబయ్య, ఆంజనేయులు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మంత్రి కుంట పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరువు ఆగస్టు 10,సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మంత్రి కుంటలో గ్రామస్తుల ఆధ్వర్యంలో వేదమంత్రాల మంత్రోచ్చారణ మధ్య శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర వేడుకకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి, వెంకటేశం గౌడ్, ప్రకాశం చారి తదితరులు హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.దేవాలయ నిర్మాణానికి చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ( 1,00,116) రూపాయల విరాళం అందజేస్తూ, గ్రామ అభివృద్ధి మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలు అని అన్నారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ స్ పార్టీ మండల అధ్యక్షులు నాయికోటి రాజేష్, మాజీ సర్పంచ్లు సురేందర్ గౌడ్, జనార్దన్, ఆంజనేయులు, నరేందర్, కదీర్,శ్రీనివాస్ రెడ్డి,బశెట్టి రాజు,శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ స్ పార్టీ నాయకులు పెంటేష్, మోహన్, శ్రీధర్ గౌడ్,నగేష్, భీమ్ రావు,శ్రీకాంత్ గౌడ్,గణేష్, రాజు గౌడ్,సాయి భరత్,శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, శ్రీనివాస్, అనిల్, శేఖర్, అది ఆంజనేయులు,నిఖిల్ గౌడ్, గోపాల్, నర్సిములు మరియు గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైనారు.



# .చెరువుల తలపిస్తున్న వర్షం నీరు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం విఠలాపురం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముందు చెరువును తలపిస్తున్న వర్షపు నీరుపాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు ఈ నీటిని దాటడానికి నానా అవస్థలు పడుతున్నారు. చిన్న పిల్లలతో సహా పెద్ద వారి వరకు ఈ వర్షపు నీటిలో కింద మీద పడుతూ..లేస్తూ వారి యొక్క చదువుని కొనసాగించుకోవడానికి ప్రతిరోజు వెళ్లడం చాలా విచారించదగ్గ విషయం.వారి చిన్ని పాదాలు గాయాలు తగులుతూ వాటికి వివిధ రకాలైన బ్యాక్టీరియా ఫంగస్ సిలింద్ర వంటి వాటి వలన గాయాలు తీవ్రమై ఇబ్బందులు పడడం చాలా విచారించదగ్గ విషయం. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు ఉండడం వల్ల పాములు తేలు వంటి విషపూరిత హానికర జీవులు తిరుగుతూ ఉన్నాయి వాటినీ చూసి గ్రామస్తులు చంపి వేయడం జరిగింది.ఇలాంటి పరిస్థితి ఉన్న ప్రాథమిక పాఠశాల పరిస్థితినీ పట్టించుకోవడానికి ఒక్క మహానుభా వుడు కూడా స్పందించకపో వడం విచారించదగ్గ విషయం. గద్వాల జిల్లా కలెక్టర్ గారు పాఠశాల గురించి చర్య తీసుకునీ పాఠశాల కు మేలు చేయండి విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



# సమస్యల పరిష్కారం కోసమే

చలో ప్రజావాణి పాదయాత్ర మహమ్మదాబాద్ ఆగస్టు 10 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలో గల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొని వాటిని జిల్లా కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమాన్ని దృష్టికి తీసుకు వెళ్లేందుకు చలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశాయ్ పల్లి చౌరస్తా నుండి ప్రారంభమై నంచర్ల మీదుగా, గాదిర్యాల గ్రామం గుండా చౌదర్ పల్లి, మంగంపేట, ముకర్లబాద్ గ్రామాల మీదుగా మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చేరుకొని కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆయా గ్రామాల ప్రధాన చౌరస్తాలలో బిజెపి పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోక్ష ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్నఈశ్వరప్ప. మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో రైతుబంధు రాలేదు, రైతు బీమా లేదు, మహిళలకు 2500 రూపాయలు రాలేదు, విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వలేదు అని ఎద్దేవా చేశారు. అయితే ప్రస్తుతం గ్రామాలలో పరిపాలన అంతా కేవలం కేంద్రం నుంచి వచ్చే నిధులతో మాత్రమే నడుస్తుందని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఉచిత రేషన్ బియ్యం, ఇందిరమ్మ ఇండ్లలో కూడా సగం కేంద్రం నిధులె ఉన్నాయన్నారు. అలాగే మండల పరిధిలో జోరుగా పనులు సాగుతున్న జాతీయ రహదారి కోసం 2100 కోట్ల నిధులు కేంద్రం ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్కు పరిపాలన చేతకావడం లేదని ఆరు గ్యారెంటీ ల పేరుతో అమలు చేతగాని 420 హామీలు ఇచ్చారు కానీ వాస్తవానికి వాటిని నెరవేర్చే శక్తి కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలు గ్రహించి వెంటనే దిద్దుబాటు చర్యగా బిజెపి పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థలలో గెలిపించి వారికి గట్టిగా బుద్ధి చెప్పాలి అన్నారు.ఈ కార్యక్రమంలో. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కరణం ప్రహ్లాద్ రావు, రాష్ట్ర నాయకులు ఏవి రాములు, పెంటన్న విజయ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, కమిటీ మెంబర్ కురవ కృష్ణ, మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు మూస నర్సింహులు, పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు హరికృష్ణ , జాజుల అనిల్ , బందయ్య, మండల అధ్యక్షులు గుండాల వెంకటేష్, శ్రీనివాస్, మల్లేష్, అనసూయ శ్యాంసుందర్, బిజెపి నాయకులు గాదె మైపాల్ , రాఘవేందర్ రెడ్డి, నరసింహులు, జై వర్ధన్ రెడ్డి, కాశీనాథ్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



# పిలుట్ల గ్రామంలో గ్రామ దేవతలకు బోనాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు10:మెదక్ జిల్లా.శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దపులి రవి,మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ , గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ నాయకులు శ్రీధర్ ,

# రైతు బీమా పథకాన్ని సద్వినియోగంచేసుకోవాలి



ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు10//నర్సాపూర్ రైతు బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం ఆమె ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు బీమా పథకాన్ని అర్హులైన వారు అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అదేవిధంగా 05జూన్ 2025 నాటికి భూభారతి పోర్టల్ లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారులులు మాత్రమే అర్హులని అన్నారు .అలాగే18నుండి 59 సంవత్సరాల వయసు పుట్టిన తేదీ 14ఆగస్టు 1966 నుండి 14ఆగస్టు2007 వరకు రెండు తేదీలు కలుపుకొని ఉన్నవారు మాత్రమే అర్హులని,దీనికోసం రైతు తప్పక పత్రాలతో జిరాక్స్ కాపీలను రైతు ఆధార్ కార్డు భూమి పట్టా పాస్ బుక్,నామిని ఆధార్ రైతు బీమా ఎన్రోల్మెంట్ పారాలను సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయానికి వెళ్లి ఏ ఈ ఓ ను సంప్రదించాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు



# కోరుట్ల మున్నూరు కాపు వెల్ఫేర్ యువజన సంఘం సొసైటీ నూతన అధ్యక్షుడిగా గుర్రాల విజయ్

ప్రజా గొంతుక ప్రతినిధి ( ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల పట్టణంలో ఆదివారం మున్నూరు కాపు వెల్ఫేర్ యువజన సంఘం సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘము అధ్యక్షులుగా గుర్రాల విజయ్. ఉపాధ్యక్షులుగా యాటం అరుణ్. ప్రధాన కార్యదర్శిగా పుప్పాల నాగరాజు. సంయుక్త కార్యదర్శిగా గోపు శేఖర్. కోశాధికారిగా గాలి శేఖర్. ఆర్గనైజింగ్ సెక్రటరీగా యతిరాజం మహేష్. కార్యవర్గ సభ్యులుగా కోసరి మధు, సోవినవేనీ స్వామి గుర్రాల ప్రశాంత్, సాగ గంగారెడ్డి, లను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన ఆధ్యక్షులు గుర్రాల విజయ్ మాట్లాడుతూ సంఘం యొక్క అభివృద్ధి కొరకు తను కృషి చేస్తానని పేర్కొన్నారు. సంఘ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘము యొక్క అభివృద్ధితోపాటు పట్టణంలోని పలు సేవా కార్యక్రమం చేపడతానని అన్నారు.



# గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ కు సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల జగిత్యాల జిల్లా కోరుట్ల గణేశ నవదుర్గ మండలి నూతన అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు కటుకం గణేష్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం రోజున ఘనంగా సన్మానించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కటుకం గణేష్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.కటుకం గణేష్ మున్ముందు మరెన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ యతిరాజం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జింధం లక్ష్మీనారాయణ, పుప్పాల ప్రభాకర్, కటుకం దివాకర్, దశరథం, ఎంబేరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 11 ఆగస్టు 2025



# భారత రాజ్యాంగ పరిరక్షణ మన ధ్యేయం

విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల కోరుట్ల పట్టణంలోని సినారే కళా భవనంలో వామపక్షాల, పులే అంబేద్కర్, మైనార్టీ , ప్రజాసంఘాల ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో " భారత రాజ్యాంగము అవగాహన సదస్సు"నిర్వహించారు. ముఖ్య అతిథి గా పాల్గొన్న విశ్రాంత జస్టిస్ బి. చంద్రకుమార్ మాట్లాడుతూ భారతరాజ్యాంగం ప్రస్తుతం పరిస్థితి గురించి మాట్లాడుతూ, ఈ దేశంలో 18 సంవత్సరం దాటిన వాళ్ళు ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నోటు కు ఓటు అమ్ముకోవద్దని సూచించారు రాజ్యాంగం ప్రజల పక్షాన ఉండి వారి హక్కులను కాపాడుతుందని అన్నారు. సమ సమాజ స్థాపనకై దేశ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.. అనంతరం మానవ వికాస్ వేదిక రాష్ట్ర కార్యదర్శి డి.హనుమంతరావు మాట్లాడుతూ మానవ హక్కులు ఈ దేశంలో భారత రాజ్యాంగం కల్పించింది, మన హక్కులను కాపాడుకుంటూ రాజ్యాంగ బద్దంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చేన్న. విశ్వనాథ్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జి. తిరుపతి నాయక్,సిపిఐ(ఎంఎల్) చింత భూమేశ్వర్ , భారత్ బచావో జిల్లా కార్యదర్శి పి నారాయణ, ఏఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మక్క , పీయుసిఐ భీమయ్య, టీపీజేసీ జిల్లా నాయకుడు పొన్నం రాజమల్లయ్య , అంబేద్కర్ యువజన సంఘం జేఏసీ పేట భాస్కర్, వడ్డెర వృత్తి సంఘం జిల్లా కార్యదర్శి కుంచం శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# 24 గంటల్లోనే బంగారం దొంగ అరెస్ట్ సొమ్ము రికవరీ బెల్లంపల్లి ఏసిపి రవికుమార్




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ గద్దరగడిలో శుక్రవారం రాత్రి జరిగిన దొంగతనం కేసును కేవలం 24 గంటల్లోనే నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని, దొంగిలించబడిన పూర్తి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపారు. పద్మావతి కాలనీకి చెందిన మేకల రాజయ్య, తన నూతన గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మి వ్రతం జరుపుకున్నారు. అదే రోజు రాత్రి 11:00 గంటల సమయంలో నిద్రకు ఉపక్రమించగా, మరుసటి రోజు ఉదయం (09-08-2025) 03:00 గంటలకు లేచి చూసేసరికి, బ్యాగులో ఉంచిన సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో వెంటనే బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, లలిత తమ సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో దొంగతనం జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించగా, జాడి సురేష్ వయస్సు 28 సంవత్సరాలు రాజీవ్ నగర్ మంచిర్యాల అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తేది 10-08-2025న అమ్మాగార్డెన్ ఏరియాలోని సీసీ పుటేజీని పరిశీలించగా, అదే వ్యక్తి అక్కడ కనిపించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసులను చూసిన నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా అతడిని చాకచక్యంగా పట్టుకున్నారు అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా, దొంగిలించబడిన బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి.విచారణలో నిందితుడు తేది 09-08-2025న పద్మావతి కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. నిందితుని మీద గతంలో (05) కేసులు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. పోలీసులు నిందితుడి వద్ద నుండి 13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, అతడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.ప్రతి ఇంటికి సీసీ కెమెరా తప్పనిసరి - అమర్చుకోవాలని ఈ కేసును ఇంత త్వరగా ఛేదించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ అత్యంత కీలక పాత్ర పోషించింది. నేరాల నియంత్రణలో, నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహాయపడతాయి. ప్రజలు తమ నివాస గృహాలు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇది మీ భద్రతకే కాక, సమాజ భద్రతకు కూడా దోహదపడుతుంది. సీసీ కెమెరాలు దొంగలకు నిరోధకంగా పనిచేస్తాయి నేరం జరిగినప్పుడు అమూల్యమైన సాక్ష్యంగా ఉపయోగపడతాయి. 24 గంటల్లో ఛేదించి, అత్యంత ప్రతిభ కనబరిచిన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, లలిత, హెడ్ కానిస్టేబుళ్ళు హేమసుందర్, సత్తయ్య, మరియు సిబ్బంది జంగు, రాము,రాజేశ్వర్ రావు, వెంకటేష్, రాకేష్, మహేష్, మరియు సీసీఎస్ కానిస్టేబుళ్ళు సతీష్, శ్రీనివాస్‌లను ఏసీపీ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేసినారు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్



# ఘనంగా అన్నేపర్తి రాణి జన్మదిన వేడుకలు

అన్నేపర్తి రాణి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్పీలు ఆర్ పి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాణిని సన్మానించిన ఆర్పీలు ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు,10) సూర్యాపేట: ఆర్పీల యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి జన్మదిన వేడుకలను సూర్యాపేట పట్టణం వినాయక నగర్ లో ఆమె నివాసంలో జన్మదిన వేడుకలను ఆదివారం ఆర్పీలు మరియు స్నేహితుల సమక్షంలో కేక్ కట్ చేసి సాలువాతో సన్మానం చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ నా పుట్టినరోజు వేడుకలకు హాజరైన ఆర్పిలకు మరియు స్నేహితులకు మరియు నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు కట్ట రాజేశ్వరి, కార్యదర్శి కోలమంగా, కోశాధికారి మంత్రాల పద్మ, ఉపాధ్యక్షురాలు గోన విజయమ్మ, ఎస్.కె నూర్జాన్, ఎస్.కె సైదాబీ, దంతాల భారతి, దాసరి మనీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బేచిరాగ్ మాధారం

ముత్యాలమ్మ బోనాల వేడుకలు ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు 10) సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని తిరుమల నగర్ లో గల బేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు, డీఎస్పీ ప్రసన్నకుమార్ తో పలువురు ప్రముఖులు, నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో దేవాలయ కమిటీ అధ్యక్షులు మారం వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శి వల్దాస్ ఏడుకొండలు,ఉపాధ్యక్షులు ఒగ్గు వెంకన్న, కోశాధికారి పరిపూర్ణచారి,మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, సలిగంటి సరిత వీరేందర్, హనుమంతరావు, జలంధర్ రెడ్డి,వల్దాస్ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# పిలుట్ల గ్రామంలో గ్రామ దేవతలకు బోనాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు10:మెదక్ జిల్లా.శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దపులి రవి,మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ , గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ నాయకులు శ్రీధర్ , గ్రామ పెద్దలు, యువకులు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీవ్రత ప్రసాదాలు స్వీకరించి మొక్కలు చెల్లించుకున్నారు.

# ఘనంగా సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నత్తి మల్లేష్ ముదిరాజ్ ను ఘనంగా సత్కరించిన ఎంపీలు ప్రజాప్రతినిధులు ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిది ( ఆగస్టు10)తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు మెదక్ జిల్లా బీసీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు భాజపా నాయకులు కాళ్లకల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేశం ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఆదివారం తమ స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మెదక్ మల్కాజిగిరి ఎంపీలు రఘునందన్ రావు ఈటెల రాజేందర్ లను నత్తి మల్లేశం ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఎంపీలు నత్తి మల్లేశం ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నత్తి మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందరికీ అందించడానికి గడప గడపకు భాజపా బూత్ స్థాయి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.బీసీలకు రిజర్వేషన్లు అంటూ స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి జాప్యం చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో భాజపా అభ్యర్థుల గెలుపు ఖాయమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు వివిధ సంఘాల నాయకులు వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు మల్లేష్ ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.





# "వరి వేస్తే సిరి" వ్యవసాయ ప్రోత్సాహానికి ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**ప్రజ గొంతుక ప్రతినిధి మక్తల్:-**

మధిరలో రూ. 630 కోట్లతో జవహర్ ఎత్తిపోతల పథకానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు శంకుస్థాపనరైతు లాభదాయక వ్యవసాయం కోసం బోనస్, గిట్టుబాటు ధరలు కొనసాగుతాయి %-% మంత్రి వాకిటి శ్రీహరిబీసీ సమాజానికి గౌరవ స్థానం %-% మంత్రి వాకిటి శ్రీహరి హృదయపూర్వక కృతజ్ఞతలుమధిర నియోజకవర్గం, మధిర మండలం వంగవీడు గ్రామంలో రూ. 630 కోట్ల అంచనా వ్యయంతో జవహర్ ఎత్తిపోతల పథకానికి డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు నేడు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారు, సహచర మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రజా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన సన్నవడ్లకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్‌కు ?500 బోనస్ అందజేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం "వరి పండిస్తే ఉరే" అనే పరిస్థితి సృష్టించిందని, ప్రస్తుత ప్రభుత్వం "వరి వేస్తే సిరి" అనే విధంగా వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు రాష్ట్రంలో పండించిన దాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా, రాష్ట్ర ప్రజలకు ప్రతి వ్యక్తికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యం పంపిణీ చేసే కీలక నిర్ణయం తీసుకున్నారని వివరించారు.30 గ్రామాలకు నీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 600 కోట్ల అంచనా వ్యయంతో సాగునీటి ప్రాజెక్టును చేపట్టిందని, ఈ పథకం ద్వారా 30 వేల ఎకరాలకు సాగునీరు అందించబడనుందని తెలిపారు.మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై, ఒక బీసీ బిడ్డగా మంత్రివర్గంలో స్థానం కల్పించడం, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రివర్యులుగా బాధ్యతలు అప్పగించడం తన అదృష్టమని మంత్రివర్యులు అభివర్ణించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# గురువుల సంక్షేమమే 'గురుదక్షిణ' లక్ష్యం:

# విజయ్ కుమార్ నారమళ్ల గురుదక్షిణ అధ్యక్షుడు

గురువుల కోసమే గురుదక్షిణ మీ సమస్యలను ప్రశ్నిస్తాం అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం మి కోసమే మేము త్వరలో ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ లలో గురుదక్షిణ కార్యాలయాలు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ గురువుల సంరక్షణ కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేయబడిన సంస్థ "గురుదక్షిణ". ఈ సంస్థ గురువుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా పోరాడాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. గురుదక్షిణ అధ్యక్షుడు నారమళ్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక కష్టాలను పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల శ్రమ దోపిడీ, తక్కువ వేతనాలు, ఎక్కువ పని గంటలు వంటి సమస్యలు సర్వసాధారణంగా మారాయి. కొంతమంది యాజమాన్యాలు ఉపాధ్యాయులను కనీస వేతనాలు కూడా ఇవ్వకుండా, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీనికితోడు, కొన్నిచోట్ల యాజమాన్యాలు, తోటి ఉద్యోగుల నుండి మహిళా ఉపాధ్యాయులకు లైంగిక వేధింపులు కూడా ఎదురవుతున్నాయని గురుదక్షిణ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మ పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి తాము షీ టీమ్స్‌తో కలిసి పనిచేస్తామని ఆమె హామీ ఇచ్చారు.గురుదక్షిణ కమిటీకి వచ్చే ఫిర్యాదుల వివరాలను గోప్యంగా ఉంచి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని విజయ్ కుమార్ నారమళ్ల తెలిపారు. విద్యాసంస్థల యాజమాన్యాలు స్పందించని పక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. గురువులు ఆత్మగౌరవాన్ని చంపుకుని దిక్కులేని స్థితిలో ఉద్యోగాలు చేయాల్సిన అవసరం లేదని, వారి సమస్యలను పరిష్కరించడానికి గురుదక్షిణ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.త్వరలో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో గురుదక్షిణ కార్యాలయాలు ఏర్పాటు చేసి, మరింత విస్తృతంగా పనిచేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గురువుల సంక్షేమం, భద్రత, వారి హక్కుల పరిరక్షణే గురుదక్షిణ ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



# రైతులకి సరిపడా యూరియా అందించాలి

ప్రజాగొంతుక: ఆగస్టు 10 :కోటపల్లి సర్కారు నిర్లక్ష్యం, అవగాహన లేమితో రైతులు యూరియా కోసం నిత్యం అవస్థలు పడుతున్నారని కోటపల్లి మండల బిజెపి అధ్యక్షురాలు పెద్దింటి స్వప్న పున్నం చంద్ ఆరోపించారు. కోటపల్లి మండల కేంద్రం లో ఆదివారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఎక్కడ కూడా యూరియా, ఎరువుల కొరత లేకుండా కేంద్ర బీజేపి సర్కారు చూస్తుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి కూడా సరిపడా యూరియా అందజేస్తున్నా కూడా రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం యూరియా కొరత సమస్య సృష్టించి రైతులను మోసం చేస్తుందని తెలిపారు. 10 20 ఎకరాలు ఉన్న పట్టాదారులు, భూములని కౌలు కిచ్చుకున్న వారు కూడా పట్టాలు చూపించి యూరియా బస్తాలు తీసుకుంటున్నారని, ఆ బస్తాలను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారని తెలిపారు. చిన్న రైతులకు, కౌలు రైతులకు యూరియా బస్తాలు అందడం లేదని, ఇదే పరిస్థితి కొనసాగితే రైతుల పక్షాన ధర్నాలు చేస్తామని చెప్పారు. కేంద్రంలోని బిజెపి గవర్నమెంట్ రైతులకు సరిపడా యూరియా సబ్సిడీతో రైతులకు సరఫరా చేస్తుంటే రాష్ట్రంలోని కాంగ్రెస్ గవర్నమెంట్ పెద్ద రైతులకు ఇస్తుందన్నారు. వారు బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నా కూడా అధికారులు పట్టించుకోకుండా చూసి చూడనట్టు వ్యవహారిస్తున్నారని అన్నారు. ఇలానే జరిగితే రైతుల పక్షాన పోరాడడానికి బిజెపి గవర్నమెంట్ ఎప్పుడు ముందుంటుందని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పెద్దింటి లచ్చన్న, జనరల్ సెక్రెటరీ కందుల వెంకన్న, కార్యదర్శి దుర్గం సంధ్య, భూత్ అధ్యక్షులు రాళ్ల బండి శ్యాంసుందర్, సీనియర్ నాయకులు దుర్గం నరసింహులు, వేగం చంద్రయ్య, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



# బీసీల నాయకత్వంలో బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుదాం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా ఆదివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తారీకు బుధవారం రోజున లయన్స్ క్లబ్, 100 ఫీట్స్ రోడ్, మంచిర్యాల నందు బీసీ రాజ్యాధికారం కోసం బీసీ, ఎస్సీ ఎస్టీలు లు అందరు కలిసి కట్టుగా ముందుకు రావాలి అని బీసీ రాజ్యాధికార సభ కు సంభందించిన పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు ఒడ్డేపల్లి మనోహర్, మహేష్ వర్మ మాట్లాడుతూ ఈ రాష్ట్రము లో బీసీ ల రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి అని బీసీ ల నాయకత్వం లో ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనారిటీ లను కలుపుకొని బహుజన రాజ్యాధికారం సాధించుకోవడం కోసం అందరం కలిసి కట్టుగా పోరాటం చేయాలి, ఈ సమాజంలో 90% మనం యున్నాం, మన ఓటు మనమే వేసుకోవాలి, అని అందుకోసం మంచిర్యాల జిల్లాలో 20 వ తారీకు సభ కు మన బీసీ ల ఆశజ్యోతి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుధాగాని హరిశంకర్ గౌడ్ బీసీ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సంగం సూర్యారావు, వట్టే జానయ్య యాదవ్, బీసీ ఉద్యమకారుడు హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర తదితరులు పాల్గొంటారు. కావున మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘం నాయకులు బీసీ ప్రజలు, మహిళలు విద్యార్థులు అధిక పాల్గొని ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరుకున్నారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు యాదబోయిన రాజన్న యాదవ్ తులా మధుసూదన్,వైద్య భాస్కర్ దుర్గం రాజేశం గౌడ్, గజ్జెల్లి వెంకటయ్య, గరిగ చే రాలు, పాకాల దినకర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ ఐదుగుడులా పోచమ్మ తల్లి బోనాలు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రాపురం ఆగస్టు 10, శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ మందుముల శ్రీశ్రీశ్రీ ఐదుగుళ్ళ పోచమ్మ తల్లి అమ్మవారి దేవాలయంలో బోనాల ఉత్సవం భాగంగా శ్రీశ్రీశ్రీ సోమేశ్వర ఆలయం నుంచి ఊరేగింపు గా ఘట్టం కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .ఈ కార్యక్రమంలో పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,పట్టభద్రుల ఎంఎల్సి అంజి రెడ్డి కూడా పాల్గొనడం జరిగింది





అంజిరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు మనందరిపై ఉన్నందున సకాలంలో వర్షాలు కురుస్తున్నాయి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి కోరుకున్నానని తెలిపారు

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.త్రుటిలో తప్పిన పెను ప్రమాదం..

తిరుమలాయపాలెం. ప్రజా గొంతుకవిద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ స్తంభం రోడ్డుపై పడి పెను ప్రమాదం తప్పింది.. తిరుమలయపాలెం మండలం రావి చెట్టు తండా గ్రామంలో విద్యుత్ తీగ లాగేందుకు ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభం ఇటీవల వర్షాలకు రోడ్డుపై పడింది.. ఆ సమయంలో రోడ్డుపై జనసంచారం లేకపోవడం వల్ల



ప్రాణనష్టం తప్పింది, పక్కన ఉన్న విద్యుత్ లైన్ పైపడితే విద్యుత్ తీగలు తెగి ప్రజలపై పడితే పరిస్థితి ఏంటని ప్రజలు విద్యుత్ శాఖ అధికారులపై దుమ్మెత్తిపోస్తున్నారు..అదే రోజు ఆ గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగ కావడంతో తృటిలో ప్రమాదం తప్పిందని చెప్పుకుంటున్నారు.. విద్యుత్ స్తంభాన్ని లోతుగా పాతకపోవడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమని చెప్పుకోవచ్చు.. విద్యుత్ స్తంభాలు పాతటంలో విద్యుత్ అధికారులు జాప్యం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వారి వృత్తిపై చిత్తశుద్ధి లేదని ప్రజలంటున్నారు..

# పటేల్ మొబైల్ షాప్ ను ప్రారంభించిన..

టి పి సి సి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు10// హత్నూర మండలం లోని దౌల్తాబాద్ గ్రామంలో నూతన పటేల్ మొబైల్ షాప్ ను టి పి సి సి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఆదివారం ప్రారంభించారు.అనంతరం నిర్వాహకులు రాజీ రెడ్డి కి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ,మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి హకీమ్,దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కే.వెంకటేశం, పి. కిష్టయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రియాజ్, వి.కృష్ణ,సందీప్,ప్రసాద్, మని డీప్,సతీష్,సురేందర్ రెడ్డి,రంజిత్ రెడ్డి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# 23,24 జిల్లాలో జరిగే రాష్ట్ర విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.

పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మార్క్స్ భవన్ లో ఆదివారం పి డి ఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కరపత్రం విడుదల చేసినారుఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా పాలన కొనసాగిస్తుంది.ఎన్నికల కు ముందు విద్యారంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తూ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముగాస్తుంది ఈ విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకపోవడం వలన విద్య పేద,బడుగు, బలహీన వర్గాలకు భారంగా మారింది. అనుమతి లేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం



మేనిఫెస్టోలో ప్రకటించినట్టు విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ప్రకటించిన హామీని తుంగలో తొక్కింది. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పి నేడు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం లేదు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం చెప్పుకోవడానికి కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా తన యొక్క నియంత పాలనను కొనసాగిస్తున్నారు. విద్యార్థులకు రావలసిన ఉపకార వేతనాలు సుమారు 8000 కోట్ల రూపాయలు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్స్, కాస్మోటిక్ చార్జెస్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. విద్యా సంవత్సరం పూర్తయిన విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ తీసుకోవడం కోసం అనేక ఇబ్బందులకు గురవుతున్నారు తక్షణమే పెండింగ్ లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న డీఈవో ఎంఈఓ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి ఫుడ్ పాయిజన్ జరిగి మరణించిన విద్యార్థుల మరణాలపై న్యాయ విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు,నూతన జాతీయ విద్య విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేయొద్దని డిమాండ్ చేశారు.పై సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తాం .మీ యొక్క ప్రజాప్రతినిధులను గ్రామాలలో అడ్డుకుంటామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అందులో భాగంగానే ఆగస్టు 23, 24 తేదీలలో మంచిర్యాల జరిగే విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేసి భవిష్యత్తు కార్యక్రమం రూపొందించి ఉద్యమాలు చేస్తామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి జగజంపులు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్,డి.రాజ్ కుమార్,జిల్లా నాయకులు కార్తీక్, వంశీ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 11 ఆగస్టు 2025

## రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి. ఏవో మాధవరెడ్డి..



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన వారు రైతు బీమా పథకానికి ఈ నెల 13తేదీ లోగా ధరఖాస్తు చేసుకోవాలని గుర్రంపోడు మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి తెలిపారు ఈ నెల 5వ తేదీ వరకు పాస్ పుస్తకాలు పొందిన రైతులు అందరూ అర్హులని అయన పేర్కొన్నారు పూర్తి చేసిన దరఖాస్తులు ఏఈఓ లకు అంద చేయాలన్నారు

## సమస్యల పరిష్కారం కోసమే చలో ప్రజావాణి పాదయాత్ర



మహమ్మదాబాద్ ఆగస్టు 10 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలో గల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొని వాటిని జిల్లా కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమాన్ని దృష్టికి తీసుకు వెళ్లేందుకు చలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశాయ్ పల్లి చౌరస్తా నుండి ప్రారంభమై నంచర్ల మీదుగా, గాదిర్యాల గ్రామం గుండా చౌదర్ పల్లి, మంగంపేట, ముకర్లబాద్ గ్రామాల మీదుగా మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చేరుకొని కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆయా గ్రామాల ప్రధాన చౌరస్తాలలో బిజెపి పార్టీ నాయకులు మాట్లాడారు.ఈ సందర్భంగా బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటి. మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో రైతుబంధు రాలేదు, రైతు బీమా లేదు, మహిళలకు 2500 రూపాయలు రాలేదు, విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వలేదు అని ఎద్దేవా చేశారు. అయితే ప్రస్తుతం గ్రామాలలో పరిపాలన అంతా కేవలం కేంద్రం నుంచి వచ్చే నిధులతో మాత్రమే నడుస్తుందని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఉచిత రేషన్ బియ్యం, ఇందిరమ్మ ఇండ్లలో కూడా సగం కేంద్రం నిధులె ఉన్నాయన్నారు. అలాగే మండల పరిధిలో జోరుగా పనులు సాగుతున్న జాతీయ రహదారి కోసం 2100 కోట్ల నిధులు కేంద్రం ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్కు పరిపాలన చేతకావడం లేదని ఆరు గ్యారెంటీ ల పేరుతో అమలు చేతగాని 420 హామీలు ఇచ్చారు కానీ వాస్తవానికి వాటిని నెరవేర్చే శక్తి కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలు గ్రహించి వెంటనే దిద్దుబాటు చర్యగా బిజెపి పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థలలో గెలిపించి వారికి గట్టిగా బుద్ధి చెప్పాలి అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కరణం ప్రహ్లాద్ రావు, రాష్ట్ర నాయకులు ఏవి రాములు , జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, కమిటీ మెంబర్ కురవ కృష్ణ , మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు మూస నర్సింహులు , పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు హరికృష్ణ , జాజుల అనిల్ , బందయ్య గారు, మండల అధ్యక్షులు గుండాల వెంకటేష్ , శ్రీనివాస్ , మల్లేష్ , అనసూయ శ్యాంసుందర్, బిజెపి నాయకులు గాదె మైపాల్ , రాఘవేందర్ రెడ్డి , నరసింహులు, జై వర్ధన్ రెడ్డి , కాశీనాథ్ , బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింధ్గి-

## దేవలమ్మ నాగవరం లో ముత్యాలమ్మ బోనాల పండుగ

ప్రజా గొంతు న్యూస్ చౌటుప్పల చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామములో ముత్యాలమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ బోనాల పండుగ లో గ్రామ మహిళలు వాడ వాడల నుండి పెద్ద ఎత్తున బోనాలను ఎత్తుకొని శివసత్తుల పూనకాలతో డప్పు చప్పులతో భక్తి శ్రద్ధలతో సమూహంగా బోనాలను ఎత్తుకొని గ్రామపంచాయతీ దగ్గర



బొడ్రాయి వద్దకు చేరుకొని అక్కడి నుండి ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని దేవాలయం చుట్టు ప్రదక్షణాలు చేసి అమ్మవారిని మనసారా కొలుచుకొని బోనాలు సమర్పించడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వర్షాలు అధికంగా పడి చెరువులు కుంటలు నిండి పాడి పంటలతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరి ఆశీస్సులు పొందారు.

## ఎంపీ వద్దిరాజు సరూర్ నగర్ శ్రీ ఖిల్లా మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



ప్రజాగొంతుక /హైదరాబాద్/ ఆగస్టు/ 10 బీసీలలో చైతన్యం బాగా పెరిగిందని తమ న్యాయమైన హక్కుల సాధనకు పోరాడుతున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఎంపీ రవిచంద్ర ఆదివారం సరూర్ నగర్ (ఎన్టీఆర్ నగర్)శ్రీఖిల్లా మైసమ్మ తల్లిని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్థార్ పుటం పురుషోత్తమ రావుతో కలసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎల్బీనగర్-దిల్ సుఖ్ నగర్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యాన అమ్మ వారికి బోనాలు సమర్పించి పండుగ చేశారు.ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై తన గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ఎల్బీనగర్ -దిల్ సుఖ్ నగర్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత పదేళ్లుగా మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి పండుగ చేస్తుండడం సంతోషదాయకం అన్నారు.రైతు బిడ్డలమైన మున్నూరుకాపులం పది మందికి అన్నం పెట్టి ఆకలి తీర్చేవాళ్లమని చెప్పారు.మనం మరింత సంఘటితమై ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ రాజ్యాధికారం దిశగా వడివడిగా అడుగులేద్దామన్నారు.మైసమ్మ తల్లి కరుణాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు మనసారా ఆకాంక్షించారు. ఎంపీ రవిచంద్రను సర్థార్ పుటం పురుషోత్తమ రావు,దేవస్థానం ఛైర్మన్ కుంచారపు సురేందర్,ఎల్బీనగర్-దిల్ సుఖ్ నగర్ సంఘం అధ్యక్షులు ఆనంతుల నవీన్, ప్రధాన కార్యదర్శి చక్రం నాగరాజు, కోశాధికారి అకినేపల్లి వేణు తదితరులు పూలమాల,శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలోసంఘం ముఖ్య నాయకులు పులిపాటి త్రివేది, తోట రాజు, ఎక్కా రమేష్ గోపాల బాలరాజు, పులిపాటి దామోదర్,మాలి కరుణాకర్, జన్నాయికోడే జగన్మోహన్, ఆరే క్రాంతి, అనికేత్, ఆంజనేయులు, ప్రవీణ్, సురేష్, చిరంజీవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా "జై మైసమ్మ తల్లి జైజై మైసమ్మ తల్లి","వర్థిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపుల ఐకృత వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ వద్దిరాజు రవిచంద్ర న్న జిందాబాద్"అంటూ నినాదాలు చేశారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రంలో వాణి విద్యా ఆలయం 2004-2005 వ సంవత్సరంలో10 వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లు చేశారు..ఈ సందర్భంగా ఒకరికొకరు ఆనాటి 20 సంవత్సరాల తరగతి గది రోజులు,జ్ఞాపకాలు, ఆటలు,పాటలు అల్లరి చేష్టలు,గుర్తు చేసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆనాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు ముస్కు నిశాంత్‌రెడ్డి

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 10 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపెల్లి మండలం గోవిందపల్లి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు లింగంపల్లి యాదగిరి నిన్నటి



రోజున అనారోగ్యంతో మరణించగా అట్టి విషయం తెలుసుకున్న గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి గారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు.వారి ఆర్థిక పరిస్తితి బాగాలేదని తెలిసి తక్షణ సాయం కింద 5,000(ఐదు వేల) రూపాయలు అందజేసారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెవెళ్ళ సత్యనారాయణ గౌడ్ చిర్ర దిలీప్ లగపతి రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగుళ్ల అమ్మవారి బోనాల్లో పాల్గొన్న కృష్ణమాచారి,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం ఆగస్టు 10,పటాన్చెరు నియోజకవర్గంలో రామచంద్రపురం పట్టణంలో శ్రావణమాసం లో జరిగే బోనాల ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయి . ఈరోజు రామచంద్రాపురం లో శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి ,రాజేందర్ చారి, శ్రీనివాస్ చారి, సాయి వెంకట హర్ష చారి తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 10 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపెల్లి మండలం తిర్మలాపురం గ్రామానికి చెందిన బోయపోతుల శ్రీశైలం తండ్రి బోయపోతుల నర్సయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయాన్ని తెలుసుకుని ఇంటికి వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడద్దని పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు జలేంధర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాడ్లు,మాజీ సర్పంచ్ లు రమేష్, గంగారెడ్డి,బోయపోతుల గంగాధర్,కచ్చు కొమురయ్య, కోమల్ల జలేధర్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిట లాడుతున్న ఏడుపాయల

ప్రజాగొంతుక (పాపన్నపేట, ఆగస్టు 10)పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. వేసవి సెలవులు, ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో పుణ్యక్షేత్రం కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు సమర్పించారు.



## అడ్తిఅసోసియేషన్‌నుఅభినందించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి..

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: నూతనంగా ఎన్నికైన అగ్రికల్చర్ మార్కెట్ అడ్తి అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తూడి విద్యాసాగర్, ఉపాధ్యక్షులు సోమ సోమేశ్వరరావు, ఇమ్మడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల రవికుమార్, సహాయ కార్యదర్శి బోనగిరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల నరసింహారావు, గుమస్తా కొదమనూరి కమలాకర్ తదితరులు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# ఘనంగా బోనాల పండుగ

ప్రజా గొంతుకజనగామ జిల్లా,):- జనగామ పట్టణంలో ఆదివారం బోనాల పండుగ కన్నుల పండుగ జరిగింది. బోనాల పండుగను పురస్కరించుకొని ప్రతి గడప నుంచి ప్రతి ఇంటి నుంచి బోనం తీసుకువచ్చిన మహిళలు అమ్మవారి దేవాలయంలో బోనం సమర్పించారు, జనగామ మధ్యలో ఉన్న బొడ్రాయి తల్లి దేవాలయంలో మొదలై పోచమ్మ తల్లి మహంకాళి దేవాలయం, అమ్మ బావి ఉప్పలమ్మ తల్లి దేవాలయం, భక్తిశ్రద్ధలతో అమ్మ వారికి బోనాలు సమర్పించారు. జనగామ ప్రజలందరినీ పిల్లాపాపను చల్లగా చూడు తల్లి అని వేడుకుంటూ బోనాలు అమ్మవారికి సమర్పించారు




# విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 10 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ ఎన్నికల్లో భాగంగా ఈరోజు అధ్యక్షునిగా పోలుకల రాజ గణేష్ చారి ప్రధాన కార్యదర్శి గా దేవరకొండ కరుణాకర్ ఉపాధ్యక్షులుగా ఎదులాపురం లక్ష్మణ చారి సజ్జనపు అశోక్ మునిగంటి ఉమాశంకర్ కోశాధికారిగా ఎదులాపురం భాస్కర చారి గౌరవ అధ్యక్షులు తాడూరి సత్యనారాయణ శ్రీ కోటి భూమయ్య మరియు కార్యవర్గ సభ్యులుగా మారుపాక రాజన్న గోపి రాజేందర్ మల్లేశం నిరంజనా చారిఎలక్షన్ ఆఫీసర్స్ కాశ గంగాధర్ రాజమౌళి పెద్దయ్య రత్నయ్య గార్లు తదితరులు ఉన్నారు

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

### ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం నేటి యువత స్వయం ఉపాధితో ఎదగాలని సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్ అన్నారు. ఆదివారం రోజున పోచన్నపేట గ్రామ నాయకులతో నేలపోగుల రాజుఏర్పాటు చేసుకున్న హెయిర్ సెలూన్.షాప్‌ను ప్రారంభించారు. వారికి ఆర్థిక సాయం గా మూడు వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నతశిఖరాలనుఅధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నీల పాపయ్య, శ్రీపతి అనిల్ కుమార్ ,దత్రపు లాజర్ ,గంధాల రమేష్ ,బడికే కిష్టయ్య, జయపాల్ రెడ్డి ,వస్పరి నర్సింలు ,మేకల ఉపేందర్ రెడ్డి, నర్సింగ ఎల్లేష్ ,కొక్కలకొండ లింగయ్య ,మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళ అదృశ్యం



ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు10//ఆస్పత్రికి వెళ్లిన వృద్ధ మహిళ అదృశ్యమైన సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తురకల ఖానాపూర్ గ్రామానికి చెందిన అందోల్ ఎల్లమ్మ (67) శుక్రవారం మధ్యాహ్నం అనారోగ్యం ఉండడంతో సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి ఇంట్లో నుండి వెళ్ళింది.సాయంత్రం అయినా ఇటికి తిరిగి రాకపోవటంతో కుటుంబ సభ్యులు ఆమె గురించి సంగారెడ్డి ఆసుపత్రి చుట్టుపక్కల, బంధువుల ఇంటికి వెళ్లిందా అని వెతికిన ఫలితం లేకపోయింది. వృద్ధు రాలు నల్లటి రంగు చీర. పసుపు పచ్చని రంగు జాకెట్ ధరించి ఉన్నది. దాంతో హత్నూర పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించి అదృశ్యమైన వృద్ధురాలి కుటుంబీకులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ తెలిపారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు...

## బోనమెత్తిన విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ మహిళలు...

## జిల్లా ఉపాధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మండల కేంద్రంలో ఆదివారం విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను జరుపుకొన్నారు. విశ్వకర్మ ,విశ్వ బ్రాహ్మణ మహిళలు భక్తిశ్రద్ధలతో,





అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించి, అమ్మవారికి ఓడి బియ్యం, పోసి భక్తిశ్రద్ధలతో మొక్కలు చెల్లించారు పెద్ద చిన్న,ధనిక పేద, అని తారతమ్యం లేకుండా అమ్మవారికి వైభవవేతంగా బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మహిళలు ఇంటికో బోనంతో డప్పుచప్పుళ్ళ, బైండ్లోల్ల ఆటపాటల మధ్య ఆలయానికి వెళ్లారు. పాడిపంట.. పిల్లాపాపలను సల్లంగ సూడాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మొక్కులు చెల్లించి, గ్రామాన్ని చల్లగా చూడాలని, గ్రామ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో, పాడి పంటలతో, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని ఆరాధిస్తారు. ఈ కార్యక్రమంలోవిశ్వకర్మ, విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కోడూరి వెంకట్ చారి, జిల్లా ఉపాధ్యక్షుడు కోడూరి మాహత్మ చారి, కోడూరి రాములు, మహంకాళి వెంకటయ్య, సుద్దోజు నరసింహ చారి, మహంకాళి శ్రీను, కోడూరీ సిద్ధులు, కోడూరి వెంకటేశ్వర్లు, కోడూరి నరసింహ చారి, కోడూరి బ్రహ్మచారి ,కోడూరీ ప్రశాంత్, మహంకాళి అనంత చారి, మహంకాళి యాదగిరి, వేములవాడ సిద్ధిరాములు ,గంధారి రాములు, గంధాల ప్రవీణ్ కుమార్, కోడూరీ చంద్రమౌళి , అనిల్, వేములవాడ బాల్రాజ్, మహంకాళి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి శివారులో పులి



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 10 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ ధర్మపురి శివారులో పులి సంచరిస్తున్నట్టు ప్రజల సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు దర్యాప్తు చేపట్టి పులి అడుగులను కనుగొన్నారు అవి చిరుత పులి అడుగులుగా అధికారులు గుర్తించినారు కాబట్టి పరిసర ప్రాంత ప్రజలు ముఖ్యంగా ధర్మపురి నాగారం కమలాపూర్ రామయ్యపల్లె నేరెళ్ల గ్రామ ప్రజలు అటవీ ప్రాంతంలోకి వెళ్లేటప్పుడు పంట చేల్లోకి వెళ్లేటప్పుడు గానీ రాత్రి వేళల్లో బయట తిరిగేటప్పుడు గానీ జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ వారు ప్రజలకు తెలిజేసారు

# కార్మికుడి కుటుంబానికి అండగా...




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కార్మికుడు గంగరబోయిన బిక్షపతి (40 )శనివారం మధ్యాహ్నం 1 గంటల సమయానికి హార్ట్ ఎటాక్ వచ్చి మృతి చెందడంతో విషయం తెలుసుకొన్న భవన కార్మికులు బిక్షపతి పార్థువదేహానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళులర్పించి 10,000 వేలరూపాయల ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి అన్ని విధాలుగా వారి కుటుంబానికి న్యాయం చేస్తామని మరియు ప్రభుత్వ వారి కుటుంబాని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో, టౌన్ అధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య, రాగిరి సత్యనారాయణ, అల్వాల రాజు, అల్వాల ఎల్లయ్య, అల్వాల నాగరాజ్,కొల్లూరు రామచంద్రం, గంధంమల్ల నరేష్, ఇరుగు మహేందర్, గంధమల్ల శ్రీనివాస్, జంపయ్య, కిష్టయ్య, కొక్కుడాల పాండురంగం, కేశయ్య, గుడ్ల మనోహర్, ఉప్పరి నరసయ్య, రాములు, రంగారెడ్డి, కొల్లూరు నరేష్, కుక్కుడాల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మకూర్ రిజర్వాయర్లో అన్ని మోటర్లు ఆన్ చేయండి

## సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గత 15 రోజుల నుండి మోటార్ల కు ముసుగేసి ఉండడంతో, రైతుల పాలిట శాపంగా మారిందని బచ్చన్నపేట మండల సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు.బొమ్మకూర్ రిజర్వాయర్ గోదారినీలతో నిండుకుండల ఉన్నప్పటికీ తపస్ పల్లికి నీళ్లను తరలించే విద్యుత్ మోటర్లు పూర్తిస్థాయిలో పంపింగ్ చేయడంలో ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు .ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బొమ్మకూర్ రిజర్వాయర్ ను సందర్శించారు .అనంతరం వారు మాట్లాడుతూ థర్డ్ పేస్ లో రెండు మోటార్లు ఉంటే ఒక మోటర్ మాత్రమే నడుస్తుందని, రెండవ పేస్ లో రెండు మోటర్లు ఉన్న ఆన్ చేయడం లేదని అన్ని మోటర్లు ఆన్ చేస్తే తపస్ పల్లికి పంపింగ్ ఎక్కువగా నడిచి నీళ్లు కాలువల ద్వారా పలు గ్రామాలలో చెరువులు కుంటలు నింపే అవకాశం ఉన్న నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నీళ్లను అదేవిధంగా తరలించడం జరిగిందని నేడు అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. వర్షపాతం తక్కువ ఉండి ఎంతైనా ప్రాంతం గా ఉన్న జనగామ నియోజకవర్గం లో అన్ని చెరువులు నిండాలి అంటే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. నారు పోసి నాట్లు వేసి నీళ్లు లేక పొలాలు ఎందుతున్నాయని రైతుల కోసం ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా పూర్తిస్థాయిలో మోటర్లు ఆన్ చేసి నీళ్లు పంపింగ్ చెయ్యాలని కోరారు.